కార్మిక లోకం

సి ఐ టి యు ఆంధ్రప్రదేశ్ కమిటీ మాసపత్రిక

సంపుటి : 14 అక్టోబరు 1988 వెల 1-00 సంచిక 10

సుందరయ్య విజ్ఞాన కేంద్రం ప్రారంభోత్సవం

కామ్రేడ్ పి ఎస్ మరణించి మూడేళ్లు అయింది. ఆయన స్మృతిని శాశ్వతం చేసేందుకు విజ్ఞాన కేంద్రం ఏర్పాట్చాలని భావించారు. ఆంధ్ర ప్రజల హృదయాలలో ఆయన చెరగని ముద్రవేశారు. ఆంధ్ర దేశంలో మొదట ఆయన ఎగుర వేసిన ఎర్రజెండా లక్షలాది చేతులను అలంకరించింది. విశాలాంధ్ర కై ఆయన పిలుపు ఆంధ్రప్రదేశ్ అవతారం దాల్చింది. ప్రజా రాజ్యం సాధించాలనే ఆయన ఆకాంక్షకు అంకితమై పనిచేస్తున్న పార్టీ ప్రజా సంఘాలు ప్రతి బింబాలై పురోగమిస్తున్నాయి నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఆయన పట్టిన తుపాకీ లక్షలాది ప్రజలను కదిలించి నైజాంను నేల కూల్చింది. నిష్కల్మషము, నిరాడంబరము అయిన ఆయన జీవితానికి జాతే జోహారు పడుతు తున్నది.

ఆయనలాగే తెల్లగా, ఆహృదయం లాగే గంభీరంగా సుందర మందిరంగా రూపు దాల్చింది సుందరయ్య విజ్ఞాన కేంద్రం అది తెలుగు వారు ఆయనకోసం నిర్మించారు. అందులోని ప్రతి ఇటుకా ఈ జాతి ఆయనకు సమర్పించిన నివాళి తమ శక్తి కొద్దీ విరాళాలిచ్చారు జీవనగమనంలో విభిన్న వర్గాల వారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన వంతుగా స్థలం అందించింది.

ఆయన మరణించిన మూడేళ్ళకే.1988 అక్టోబరు 10 న సుందరయ్య విజ్ఞాన కేంద్రం పని చేయడం ప్రారంభించింది. ఆంధ్రప్రదేశ్ ప్రజాతంత్ర ఉద్యమానికి ఏభై ఏండ్ల పాటు రెండు కళ్ళుగా పని చేశారు. కామ్రేడ్ పి.ఎస్ కామ్రేడ్ ఎం బి ఆ జంట కవులలో మిగిలి వున్న నేత కామ్రేడ్ ఎం బి ఆ సభకు అధ్యక్షత వహించారు కామ్రేడ్ పి ఎస్. ఆంధ్ర దేశంలో ఎగురవేసిన ఎర్రజెండాను ఆయన స్మృతి చిహ్నం పైన ఉద్యమ్యలో పెన వేసుకుని కలసి కృషి చేసిన కామ్రేడ్ ఎం.హెచ్. ఎగుర వేశారు. పార్టీ బాధ్యతలలో వారసుడైన కామ్రేడ్ ఎల్.బి జి స్వాగతం పలికి, ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని శపథం పట్టారు పార్టీలో ఆయనతో కలసి కృషి చేసిన కామ్రేడ్ జ్యోతిబాసు సుందరయ్య విజ్ఞానకేంద్రాన్ని ప్రారంభించారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఆయన చిత్ర పటాన్ని ఆవిష్కరించి జోహార్లు తెల్పారు.

అక్టోబరు 10. హైద్రాబాద్ నగరం వళ్ళు విరుచుకొని నిద్ర లేవక ముందే రాష్ట్రం నలు మూలల నుండి వేలాదిమంది తరలి రావడం ప్రారంభమైంది. నగరం నలు మూలలా జరిగిన అలంకరణల తోరణాలు వారకంతా స్వాగతం పలికాయి ఏమూలకేగినా సుందరయ్యగారి చిత్రంలో అలంకరించిన పోస్టర్లు చిరునవ్వులు చిందిస్తూ పలుకరించాయి.

మధ్యాహ్నానికి సముద్రపు అలల్లాగా ప్రజలు వస్తూనే వున్నారు. అన్ని జిల్లాల నుండి అన్ని వర్గాల నుండి ప్రజా సందోహం కదలి ముందుకు ఉరికింది.

నగరంలో

నగరం ముందుగానే ఇందుకు సిద్ధపడింది. వందలాది కార్యకర్తలు 30 వేల ఇండ్లు తిరిగారు ప్రారంభోత్సవ కార్యక్రమం వివరించారు. మరోసారి విరాళాలకు విజ్ఞప్తి చేశారు.

బహిరంగ సభా స్థలంలో ప్రజలు కూర్చునేందుకు అనువుగా చదునైంది

సభకు ముందు విప్లవ గేయాలావన ప్రారంభమయ్యే సరికే సభాస్థల నిండి పోయింది. చుట్టూతా గల యిండ్ల బాల్కనీలు, మేడలు ప్రజలతో కిటకిట లాడాయి కాలు తీసి పెట్టడమే గగనమయ్యే రీతిలో ప్రజలు గుమి గూడారు.

ఆదివాసులనుండి ప్రముఖ పారిశ్రామిక వేత్తలవరకు అంతా సభలో కనిపించారు. విభిన్న రాజకీయ పార్టీలకు చెందిన వారు వివిధ భావాలకు చెందినవారు సహితం వచ్చారు.

ఇంతటి సభా అత్యంత ప్రశాంతంగా సాగిపోయింది. ఎర్ర చొక్కాల వాలంటీర్లు ప్రజలందరినీ సర్దారు. సభకు వచ్చిన ప్రజల చైతన్యం. వాలంటీర్ల సామర్థ్యం కలసి సభ అత్యంత కన్నుల పండువగా సాగేందుకు దోహదం చేసింది.

హైద్రాబాద్ నగరంలో ప్రజాతంత్ర ఉద్యమం ఇంత పెద్ద సభ గతంలో జరప లేదు. నగరమంతటినీ కదిలించే కృషి గూడ ఇదే మొదటిది. నగరంలో ప్రజాతంత్ర ఉద్యమ సుగంధాలు ఆనాడు విరజిమ్మాయి. ఆ వుద్యమ శ్రేయోభిలాషులలో అనేకులు సంవత్సరాల తరబడి కేవలం ప్రేక్షక మాత్రులుగా మాత్రమే వుండే స్థితి నుండి, మరొకసారి చురుకుగా కదిలారు. నిరాశా నిస్పృహలలో వుండిన అనేకులలో ఆశా భావం చిగురించింది.

సుందరయ్య విజ్ఞాన కేంద్రం ప్రారంభోత్సవం రేకెత్తించిన ఆశలు సఫలం చేయడం మన బాధ్యత.

మన కర్తవ్యం.

ప్రారంభోత్సవం జరిగింది. కలకాలం విజ్ఞాన కేంద్రం ప్రజలకు ప్రజాతంత్ర ఉద్యమానికి తోడ్పడాలి.

అందుకు మనమూ దోహదం చేయాలి.

మీ పెళ్లి రోజు విందు బదులు సుందరయ్య విజ్ఞాన కేంద్రానికి ఒక పత్రిక చందా కట్టవచ్చు. మీ బిడ్డల పుట్టినరోజున సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పిల్లలు ఆడకునేందుకు వస్తువు బహూకరించవచ్చు.

మీ పెద్దల జ్ఞాపకార్థం కొత్తగా వచ్చే పుస్తకాలు కొని యివ్వవచ్చు.

ఇలా ...మనకు భారం కాకుండానే సుందరయ్య విజ్ఞాన కేంద్రానికి తోడ్పడే మార్గాలెన్నో వున్నాయ్.

మనసుంటే మార్గాలు కరువౌతాయా?

కార్మికలోక

జాత్యహంకారం చెరనుండి మండేలా విడుదలకు పోరాడండి

ప్రపంచమంతా స్వేచ్ఛావాయువులు పీలుస్తున్నా, యింకా 20 శాతం గా తెల్ల వారి జాతి వివక్షతా పదఘట్టనల క్రింద నలిగి పోతూ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకోసం పోరాడుతూ ఉన్నది 80 శాతంగా ఉన్న దక్షిణాఫ్రికానల్లజాతి ప్రజానీకం. జాతీయ స్వాతంత్ర్యం కోసం, జాతి అణచివేత విధానానికి వ్యతిరేకంగా విరామమెరుగని పోరాటం కొనసాగిస్తున్న దక్షిణఆఫ్రికా ప్రజల, ఆఫ్రికన్ జాతీయ కాంగ్రెస్‌ల ప్రియతమ నాయకుడే నెల్సన్ మండేలా. బోథా ప్రభుత్వ 'నరక కూపాల్లాంటి' జైళ్లలో క్రూరచిత్రహింసలకు సైతం లొంగకుండ 26 సం॥ రాలుగా జైలు జీవితం గడుపుతున్న మండేలా క్షయ వ్యాధితో బాధపడుతున్నాడు.

దక్షిణాఫ్రికాలోని తూర్పు కేప్ నందలి 'ట్రాన్స్కి' ప్రాంతంలోని 'ఉంటాటా' లో 1918 జూలై 18 న నెల్సన్ రోహిహ్లాహ్లా మండేలా జన్మించాడు. 20 సంవత్సరాల యువప్రాయంలోనే సాంప్రదాయక గిరిజన హక్కులను త్యజించి న్యాయవాద జీవితం గడపడానికి నిశ్చయించుకుని, దక్షిణాఫ్రికా యూనివర్శిటీ నుండి 1942లో న్యాయపట్టా పొంది, జోహన్స్ బర్గ్‌లో 10 సం॥ రాల తర్వాత అలివర్ టాంబోలో కలిసి న్యాయసంస్థను ఏర్పాటు చేశాడు. వారు వివక్షతా చట్టాల బారినుండి వందలాది ఆఫ్రికా, పౌరులను కాపాడారు.

బాల్యంనుండే దక్షిణాఫ్రికా ప్రజల కోసం పోరాటం చేయాలనే దీక్ష గల నెల్సన్ మండేలా 25 ఏళ్ళ ప్రాయంలో ఆఫ్రికా జాతీయ కాంగ్రెస్ (ఎ ఎన్ సి) లో చేరి, వాల్టర్ సిసులు, అలివర్ టాంబో, ఆంటోన్ లెంబెడె తదితరులతో కలసి ఎ ఎన్ సి యూత్‌లీగ్‌ను ఏర్పరచడంలో కీలక పాత్ర వహించాడు. జాతి వివక్షతకు వ్యతిరేకంగ మిలిటెంట్ పోరాటాలు చేసే సంస్థగా ఎ ఎన్ సి మారడానికి ముఖ్య పాత్ర వహించాడు.

1952 లో ట్రాన్స్‌వాల్ ఎ ఎన్ సి శాఖకు అధ్యక్షుడుగాను, ఎ ఎన్ సి జాతీయ డిప్యూటీ అధ్యక్షుడుగాను ఎన్నికైనాడు. జాతి వివక్షతకు వ్యతిరేకంగా నిర్వహించిన బ్రహ్మాండమైన శాసనోల్లంఘన ఉద్యమం, అక్రమన్యాయాలను వ్యతిరేకించే ఉద్యమం సందర్భంగా "వాలంటీర్ దళనాయకుడు"గా ఉండి గణనీయమైన కృషిచేసి మరింత ప్రాచుర్యం సంపాదించాడు.

1952 నుండి అనేక నిషేధాజ్ఞలకు గురికావడం వలన రాజకీయ కార్యక్రమాలపై అనేక వత్తిడిలు వచ్చాయి. అయినా అనేక కార్యక్రమాలకై చొరవ తీసుకోవడంతో ప్రోత్సాహక శక్తిగా మండేలా కృషి చేశాడు. సోఫియా పట్టణ ప్రజలను బలవంతంగా తొలగించడానికి వ్యతిరేకంగా 1953 లో పెద్ద బహిరంగ సభలో ప్రసంగించాడు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన "స్వాతంత్ర్య ప్రకటన"Freedom charter)ను ఆమోదించిన ప్రజలమహాసభను 1955 లో ఏర్పాటుచేయడంలో కీలకపాత్ర వహించాడు. దీని ఫలితంగా 1956 డిశంబర్ 5 న దేశద్రోహ నేరం క్రింద ప్రభుత్వం అరెస్టు చేసింది 1958 జూన్‌లో వెన్నీ నొంజామో మడికిజెలాతో వివాహం జరిగింది. దేశద్రోహ విచారణ 1958 ఆగష్టునుండి 1961 మార్చి వరకు కొనసాగి మండేలాతోపాటు 156 మందిమీద కేసులు కొట్టివేశారు.

1960 మార్చి 21న జరిగిన షార్ప్‌విల్లె హత్యాకాండతో దక్షిణాఫ్రికా స్వరూపమే మారిపోయింది సంచార చట్టాలకు వ్యతిరేకంగా శాంతియుతంగా ప్రదర్శన చేస్తున్న ప్రజలపై కాల్పులు జరిపి 69 మంది ప్రజలను బలిగొన్నది నిరంకుశ ప్రభుత్వం. ప్రభుత్వం ఎమర్జెన్సీ విధించి, ఎ.ఎన్.సి ని నిషేధించింది.

తెల్లజాతివారి దక్షిణాఫ్రికా నూతన రిపబ్లిక్ ఏర్పాటును వ్యతిరేకించడానికి మండేలా నాయకత్వంలో 1961 మేలో జాతీయ కార్యాచరణ కౌన్సిల్ సమావేశం పిలిస్తే-ఈ చర్యను ప్రభుత్వం క్రూరంగా అణచజూచింది. అప్పుడు మండేలా "మా అహింసాయుత పోరాటాన్ని రాక్షసబలంతో అణచటానికి ప్రభుత్వం భావిస్తే, మేము మా ఎత్తుగడల గురించి పునారాలో

చించాల్సి ఉంటుంది. నా దృష్టిలో అహింసాయుత విధానం యొక్క అధ్యాయం ముగుస్తున్నది." అని ప్రకటించాడు

ఏ.ఎన్.సి. సాయుధ దళం అయిన **Umkhonto we Sigwe (Spear of the Nation)**ను ఏర్పాటుచేసి, దానికి నాయకత్వం వహించి ప్రతిఘటన చర్యలు ప్రారంభించాడు. అజ్ఞాత వాసంలోకి వెళ్ళి రహస్యంగా దేశం వదలి ఆఫ్రికా దేశాలు బ్రిటన్ తిరిగివచ్చాడు. దేశాధినేతలను కలిసి వచ్చాడు. తిరిగి రాగానే ప్రభుత్వం 1962 ఆగస్టు 5న అరెస్టు చేసి చట్టవిరుద్ధంగా దేశం వదిలి వెళ్ళాడని కేసుపెట్టి 'రివోనియా కేసులో ప్రధాన ముద్దాయిగా చేసి 5 సం॥రాల జైలు శిక్ష విధించింది. విచారణ సందర్భంగా 1964 ఏప్రియల్ 20న "నేను చావడానికి సిద్ధపడే ఉన్నాను" అన్న ప్రఖ్యాత ఉపన్యాసం చేశాడు. 7గురు సహచరులతో కలిసి ప్రభుత్వాన్ని కూలదోయడానికి సిద్ధపడ్డాడనే నేరంపై 1964 జూన్ 12న యావజ్జీవ కారాగార శిక్షను గురైనాడు. మండేలాతో పాటు యావజ్జీవ శిక్షకు గురైన 5గురు ఇంకా జైలులోనే ఉన్నారు. ఒకరిని విడుదల చేశారు సుకొకరు 1985లో విడుదలై బ్రిటన్‌లో ఉన్నారు. మరొకరు 1987లో విడుదల అయినప్పటికి రేపు పట్టణంలో తీవ్రమైన ఆంక్షలతో జీవిస్తున్నారు.

నెల్సన్ మండేలా 26 సంవత్సరాలుగా జైలులో గడిపారు. అయినప్పటికీ మారు పేరుగా, దక్షిణాఫ్రికా ప్రజల ప్రియతమ నాయకునిగా వెలుగొందుతున్నాడు. జాతి వివక్షత పై రూపు మాపకుండా నెల్సన్ మండేలా మరియు ఇతర రాజకీయ ఖైదీలను విడుదల చేయకుండా దక్షిణాఫ్రికాకు అర్థవంతమైన పరిష్కార మార్గం లేదని ప్రపంచమంతా గుర్తిస్తున్నారు. అయినా "ఊరంతా ఒకదారి అయితే ఉలిపి కట్టెది" వేరొకదారి అన్నట్లు అమెరికా, బ్రిటన్ సామ్రాజ్యవాద దేశాలు వారి తాబేదార్లు మాత్రం జాతి వివక్ష ప్రభుత్వాన్ని నిలబెట్టుతున్నారు.

నెల్సన్ మండేలా 70వ జన్మదిన వార్షికోత్సవాల సందర్భంగా లండన్‌లోని 'జాతి వివక్షతా వ్యతిరేక ఉద్యమం' వారు 1988 జూన్ 12న (మండేలాకు శిక్షపడిన రోజు) గ్లాస్గోలో ప్రారంభమై జూలై 18కి (జన్మదినం) లండన్‌వరకు 590 మైళ్ళ **Freedom March** ద్వారా మండేలా విడుదల కోరారు. మన దేశంలో "జాతి వివక్షతకు వ్యతిరేకంగా ట్రేడ్ యూనియన్‌ల కమిటీ" ఏర్పడి ఢిల్లీ, బొంబాయి తదితర పట్టణాలలో ఆందోళన నిర్వహించుతున్నది.

"దక్షిణాఫ్రికా ప్రభుత్వాన్ని వేరుపరచే ప్రతి చర్య మా పోరాటానికి బలాన్ని చేకూర్చుతుంది" అని నెల్సన్ మండేలా జైలు నుండి సందేశం పంపారు.

ప్రతి స్వేచ్ఛా ప్రియుడు, ప్రజాస్వామ్యవాది గళమెత్తి నినదించాలి. "నెల్సన్ మండేలాను విడుదల చేయాలి! నమీబియాకు స్వాతంత్ర్య మివ్వాలి! దక్షిణాఫ్రికాను విముక్తి చేయండి! శ్వేతజాతి పాశిస్టు ప్రభుత్వంపైన ఆంక్షలు విధించండి!"

నెల్సన్ మండేలాను విడుదల చేయాలంటూ భారత దేశంలోని వివిధ రాష్ట్రాలలో ట్రేడ్ యూనియను సభలు జరిపి తీర్మానాలు చేశాయి. దుర్గాపూర్ ఉక్కు నగరంలో సదస్సు జరిగింది. విశాఖ పట్టణంలో ఉక్కు కార్మికుల సభ జరిపి మండేలా జీవిత చరిత్ర వివరించారు. జలాస్‌పూర్ ధన్‌బాద్‌లో 4 కిలో మీటర్ల మారం ప్రదర్శన, ఆ తర్వాత బహిరంగ సభ నిర్వహించారు. జబల్‌పూర్‌లో మెడికల్ రిప్రెజెంటేటివ్స్, విద్యార్థి, యువజన, సి.ఐ.టి.యు. కార్యకర్తలు సంయుక్తంగా కార్యక్రమం చేపట్టారు. పాట్నా (బీహార్)లో అన్ని కేంద్ర ట్రేడ్ యూనియన్ సంస్థల ప్రతినిధులు కలిసి మండేలా 70వ జన్మదినోత్సవం జరిపారు. రాజస్థాన్‌లోని ఉదయపూర్ పట్టణంలో వివిధ ట్రేడ్ యూనియన్ సంస్థలు కలిసి సెమినార్ నిర్వహించారు.

నెల్సన్ మండేలాను విడుదల చేయాలనే నినాదం ఖండ ఖండాలల్లోను మార్మోగింది.

ప్రావిడెంటు ఫండు వసూలు రేటు పెంపు

ప్రావిడెంటు ఫండ్సు అండ్ మిసిలేనియస్ ప్రొవిజన్స్ యాక్టు 1952 లోని సెక్షన్ 6 కు చేసిన సవరణ ప్రకారం ఫండు ముకాలు రేటు 8 1/3 శాతంగా మార్చబడినది. బేసిక్ వేతనం, డియర్‌నెస్ ఎలవెన్సు, రిటైనింగ్ ఎలవెన్సు మరియు భోజనం సౌకర్యం నిమిత్తం రాయితీ యిచ్చివుంటే దాని డబ్బు విలువ కూడిన మొత్తం జీతంలో నుండి 8 1/3 శాతం చొప్పున కార్మికుల నుండి అతని వాటాగా వసూలు చేయాలి. అంతే మొత్తాన్ని యజమాని నుండి కూడ వసూలు చేయాలి. 1988 సెప్టెంబరు నెలలో చెల్లించే అగష్టు నెల నుండి జీతంలో పై విధంగా వసూలు చేయాలి.

పై విధంగా మినహాయించిన పైకము ప్రావిడెంటు ఫండుకు జమచేయాలని అసిస్టెంటు పి.ఎఫ్ కమీషనర్ ENF గారు 8.9-1988 తేదిగల లేఖలో సంబంధిత యజమానులందరికి తెలియజేశారు.

రాష్ట్రమంతటా వార్షిక సభలు

ఎ.పి.ఎస్.ఆర్.టి.సి.లో స్టాఫ్&వర్కర్స్ ఫెడరేషన్ నిర్మాణం 16-9-88 నాటికి 9 సం॥లు పూర్తి అయి 10వ సం॥లోకి వచ్చిన సందర్భంగా ఫెడరేషన్ సంస్థాపక వారోత్సవం పసునిచ్చి రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిన రాష్ట్రంలోని అన్ని డిపోలల్లో ఉత్సాహపూరితంగా వార్షిక సభలు జరిగాయి. డిపోలలో అలంకరణలు చేయడం, జండాలు ఎగురవేయడం, సభలు సమావేశాలు జరపడం జరిగాయి

ఇప్పటికి అందిన సమాచారం ప్రకారం హైదరాబాద్ నగరంలోని కుషాయిగూడ, ఉప్పల్, హయత్ నగర్, మిధాని, రాణీగంజ్, మెహిదీపట్నం, డిపోలలోను, వనపర్తి, కరీంనగర్, వరంగల్, కొత్తగూడెం. మధిర, భద్రాచలం, నూజివీడు తిరువూరు, మచిలీపట్నం, జగ్గయ్యపేట, విజయవాడ డిపో, వర్క్‌షాపు, ఒంగోలు, అద్దంకి, కావలి, నెల్లూరు, ఆత్మకూరు, కర్నూలు, డిపోలలో జరిగాయి.

సి.ఐ.టి.యు. ప్రతినిధి వర్గం చైనా పర్యటన

అఖిలచైనా ట్రేడ్‌యూనియన్ల సమాఖ్య ఎ సి.ఎఫ్.టి.యు ఆహ్వానంపై సిఐటియు ప్రతినిధివర్గం యీ సంవత్సర జులై 21 నుండి ఆగస్టు 5 వరకు చైనాలో పర్యటించింది. ఎ.సి.ఎఫ్. టి.యు.కు, సిఐటియుకు సౌహార్ధపూరితమైన సత్సంబంధాలు కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్నాయి. దీనిని మరింత వృద్ధి పర్చుకొనుటకు యీ ప్రతినిధి వర్గాల పర్యటనలు దోహదం కాగలవు. 1981 నుండి ప్రతి సంవత్సరం ఎ.సి యఫ్ టి యు ఆహ్వానం మేరకు సి.ఐ.టి యు ప్రతినిధి వర్గాలు చైనా పర్యటనగావిస్తున్నాయి.

అఖిల చైనా ట్రేడ్ యూనియన్ల సమాఖ్య ప్రతినిధి వర్గాలు సి ఐ.టి.యు ఆహ్వానంపై కాన్పూరు, బొంబాయిలలో జరిగిన సి.ఐ టి యు అఖిల భారత మహాసభలకు హాజరయ్యారు.

గత 6 సంవత్సరాలుగా సి.ఐ.టి.యు ప్రతినిధి వర్గాలు చైనా పర్యటించాయి. ఈ సంవత్సరం ప్రతినిధివర్గం 7 వది. ఈ ప్రతినిధివర్గంలో సభ్యులు 5 గురు. ఈ సంవత్సరం ప్రతినిధివర్గంలో ఒక మహిళా కామ్రేడ్ వున్నారు.

ప్రతినిధివర్గం నాయకుడుగా కామ్రేడ్ జీవన్‌రాయ్. సి.ఐ.టి.యు వర్కింగ్‌కమిటీ సభ్యుడు. ఆలిండియా స్టీల్ వర్కర్స్ ఫెడరేషన్ వైస్. ప్రెశిడెంటు, దుర్గాపూర్. పశ్చిమ బెంగాల్. మహిళా కామ్రేడ్ సివానీ శేన్ గుప్తా. ట్రాన్స్‌పోర్టు శాఖలో ఉద్యోగిని, వర్కింగ్ ఉమన్ కో ఆర్డినేషన్ కమిటీ, పశ్చిమ బెంగాల్, సి ఐ.టి.యు జనరల్ కౌన్సిలు సభ్యురాలు. కేరళనుండి కామ్రేడ్ వి జి. భాస్కర్ నాయర్, రాష్ట్ర కార్య దర్శులలో ఒకరు. సి ఐ.టి.యు వర్కింగ్‌కమిటీ మెంబరు, గుజరాత్ నుండి కామ్రేడ్ హరికిషన్‌షా, రాష్ట్ర కార్యదర్శి సి.ఐ.టి.యు జనరల్ కౌన్సిలు మెంబరు. ఆంధ్ర ప్రదేశ్ నుండి నేను ప్రతినిధి వర్గంలో వున్నాము. సి.ఐ.టి.యు అధ్యక్షులు కామ్రేడ్ రణదివేగారు, కార్యదర్శి కామ్రేడ్ యం కె. పాండేగారు ప్రతి నిధి వర్గం చైనా పర్యటనకై వెళ్ళే ముందు తగు సూచనలు చేశారు. తిరిగి వచ్చాక పర్యటన విశేషాలు తెలుసు కున్నారు. జులై 16 కే మేము చైనా చేర వలసి యుంది. అయితే ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ విదేశీపర్యటనలలో విమానయాన టైంటేబుల్స్ మార్పు, ఢిల్లీలోని అంతర్జాతీయ విమానా శ్రయంలో మా ప్రతినిధి వర్గంకు కలిగిన ఆటంకాలతో జూలై 15 రాత్రి వెనుతిరిగి వచ్చి 19 వ తేదీ రాత్రి తిరిగి వెళ్ళ గలిగాం. మరునాడు రాత్రి హాంకాంగ్‌లో గడిపాం

17 నుండి నిర్ణయించబడ్డ పర్యటన. ప్రోగ్రాం 4 రోజులు ఆలస్యంగా జులై 21 నుండియేర్పాటు చేయాల్సివచ్చింది. అందువల్ల ఏనాన్,చియాన్ రెండుకేంద్రాలు మా పర్యటన రద్దు చేయబడింది. చైనా రాజధాని బీజింగ్‌లో 3 రోజులు గడిపాము. ఎ సి ఎఫ్.టి యు అంర్జాతీయ సంబంధాల శాఖ డిప్యూటీ ఛీఫ్ కామ్రేడ్ షేన్ గూహా విమానాశ్రాయానికి వచ్చి ప్రతినిధి వర్గానికి స్వాగతం చెప్పటమేగాక 16 రోజులు ప్రతినిధివర్గం వెంట అన్ని కేంద్రాలువుండి మాకు వీడ్కోలు చెప్పే వరకు మా కవసరమైన సకల సౌకర్యాలు యేర్పాటులు చూశారు. హారీ అనే యువకుడు అనువాదకుడుగా మొదటి నుండి చివరి వరకు మా ప్రతినిధి వర్గంతో వున్నారు. ఎ.సి.యఫ్. టి.యు అంతర్జాతీయ సంబంధాల శాఖా డైరెక్టరు కామ్రేడ్ దదాంగ్, డిప్యూటీ డైరెక్టరు షెన్‌రూహువా, సెక్రటేరియట్ సభ్యుడు ఫాన్ జాడే పెకింగ్‌లో ఎ.సి. యఫ్ టి.యు కేంద్రకార్యాలయంలో ప్రతినిధి వర్గాన్ని ఆహ్వానించి గౌరవించారు. చైనా కార్మికవర్గం నేడు నిర్వహిస్తున్న కర్తవ్యాల గురించి వివరించారు.

అఖిల చైనా ట్రేడ్ యూనియన్ల సమాఖ్య 1925 సంవత్సరంలో యేర్పడింది. అనేక పోరాటాలూ, త్యాగాలు ఫలితంగా విప్లవం విజయవంతమై 1949 అక్టోబరు 1 న కార్మిక, కర్షక రాజ్యం చైనా ప్రజాతంత్ర రిపబ్లిక్ యేర్పడింది. నేటికి యెంతో అభివృద్ధి సాధించింది. నేడు చైనా సోషలిజం ప్రాధమిక దశలో వున్నదని చెప్పారు. ఉత్పత్తి శక్తుల అభివృద్ధి తమ తక్షణ కర్తవ్యం అన్నారు. ఆధునిక శాస్త్ర, సాంకేతిక విజ్ఞానాలను స్వంతం చేసుకొనుట ద్వారా కార్మిక, కర్షకుల జీవన ప్రమాణాలను మరింతగా వృద్ధి గావించుటకు కృషి చేస్తున్నామని చెప్పారు. చైనా ట్రేడ్ యూనియన్ సమాఖ్య సభ్యత్వం నేడు 93 మిలియన్లు వుందని. రాష్ట్రస్థాయి 30 ట్రేడ్ యూనియను కౌన్సిల్సు వున్నాయని, 49 పారిశ్రామిక ఫెడరేషన్లు వున్నాయని చెప్పారు. దేశంలో జరుగుతున్న మొత్తం ఉత్పత్తిలో 97 6 శాతం సోషలిస్టు పబ్లిక్ ఆధిపత్యం క్రింద వుంటుందని, కేవలం 2.4 శాతం మాత్రమే ప్రైవేటు ఆధిపత్యం క్రిందవుందని చెప్పారు. గత 9 సంవత్సరాల కాలంలో జాతీయ ఉత్పత్తికి 3 రెట్లు పెరిగిందని, కార్మికుల జీవన ప్రమాణం 10 శాతం ప్రతియేటా పెరిగిందని చెప్పారు.

బీజింగ్ జనరల్ కంబస్టన్ ఇంజన్ ప్లాంటును సందర్శించాం వైస్. చైర్‌మెన్ సాంగ్ షెచీ ప్రతినిధి వర్గానికి ఆ ప్లాంటులోని భాగాలు చూపించారు. అది పెద్ద ప్లాంటు అందులో 18 వేల మంది కార్మికులు పని చేస్తున్నారు. అందులో 90 శాతం ట్రేడ్ యూనియన్ సభ్యులు. ప్రజాస్వామిక యాజమాన్యం, ప్రభుత్వం డైరెక్టరును నియమించింది. కార్మిక ప్రతినిధులు యాజమాన్యంలో భాగస్వాములు. ఉత్పత్తి నిర్వహణ, ఆదాయ, వ్యవహారాలు, వేతనాలు మొదలగు అన్ని విషయాలలో కార్మిక కమిటీకి పాత్ర వుంది. ఈ ప్లాంటులో ట్రక్కులు, ఇంజన్లు ట్రాక్టర్లు, విడి భాగాలు ఉత్పత్తి అవుతాయి. వర్కర్సుకు క్యాంటిన్ సదుపాయాలున్నాయి ప్లాంటులో తిరుగుతున్నప్పుడు మేము గమనించింది ఎయిర్‌ఫాన్స్ వున్నాయి. కొన్ని భాగాల్లో అమర్చిన శ్రవణయంత్రాల ద్వారా చక్కని మ్యూజికల్ సంగీతం, పాటలు తక్కువ ధ్వనితో వినుపించుతున్నాయి. కార్మికుల భద్రతా యేర్పాట్లు, శుభ్రత కన్పించాయి. మనపరిశ్రమల్లోలాగా గాకుండా సగభాగం మహిళా కార్మికులు పరిశ్రమల్లోను, ప్రతిఉత్పత్తి రంగంలోను, ప్రభుత్వ ఆఫీసుల్లోను పని చేస్తున్నారు. (సశేషం)

ధరల పెరుగుదలతో చితికిన సామాన్యుడు

అబ్బబ్బ, పిల్లల సదువూ పాడవుతున్నది. డబ్బుకు డబ్బూ పోతున్నది. అయినా వారెందుకు పట్టించుకోరో అర్ధం కావటంలేదు. వాన్న పోతే పోయారుగానీ నాకొచ్చిందయ్యా తంటా. శనివారం తెలుగు సినిమా, ఆదివారం హిందీ సినిమా గురువారం చిత్రలహరి, మరోవారం మరొకటి. పిల్లలను ఆపలేక పోతున్నాను. రోజు సుబ్బారావు గారింట్లో టీవీ దగ్గర చేరుతున్నారు. వారు మాత్రం ఎంతకాలం ఓపిక పట్టగలరు? చీదరించుకుంటున్నారు. కోపంతో ఈరోజు చెంపలు వాచేలా కొట్టానయ్యా, కానీ ఇప్పుడు బాధ ఆపుకోలేక పోతున్నాను. కడుపు తరుక్కుపోతున్నది. పసికందులు, వారినని లాభం ఏమున్నది?

మాటలాపి వెంకయ్య ఆలోచనలో పడ్డాడు.

పోనీ.... నెలకోసారి సినిమాకి తీసుకెళ్ళి పిల్లలను సంతృప్తి పరుద్దామనుకున్నా కానీ ఇద్దరు పిల్లలు, నేను నాభార్యమొత్తం నల్గురం కదా. సినిమా టిక్కెట్టు రేట తక్కువేమీలేదు. పైగా బస్సుఛార్జీలూ పెరిగాయి.

అదేమిటి వెంకయ్యా? జీతాలు పెరిగి 6 నెలలే కదా అయ్యింది. "జీతం బాగా పెరిగింది, ఇక నాకే బాధా లేద"న్నావు కదయ్యా! ఏదో రానేవాడల్లా ఆగి మరీ అడిగాడు బంగారయ్య.

అన్నదతా అన్నమాట నిజమే. కానీ తీసుకున్న జీతం ఇంటికి చేరకముందే జేబు ఖాళీ అవుతుందని ఊహించలేదు. ఉప్పు, కారం, పప్పు, బియ్యం, పంచదార, కూరగాయలు, చెప్పులు, సబ్బులు, బట్టలు, మందులు, మంచినూనె, కిరసనాయిలు, టూత్ పేస్ట్ ఇలా లెక్కవేస్తే ధరలు పెరగని సరుకులేమన్నా ఉన్నాయా? చిన్న పాప పాలధర పెరిగింది, పెదబాబుకు స్కూలుఫీజు, పుస్తకాలు, స్టేషనరీ ధరలు పెరిగాయి. 9 మాసాల్లో పామోలిన్ ధర 60 శాతం పెరిగింది. ఇంట్లో అడుగు పెట్టడానికే భయమయ్యేంతగా ఇంటి అద్దె పెరిగింది. ఈ పెరిగిన ధరలన్నీ కలిపితే పెరిగిన జీతంకన్నా రెట్టింపు. ఏంచేయను బంగారీ? ఇవన్నీ సగటుమనిషి కనీసం బ్రతకటానికి కావల్సిన వస్తువులు కదా? వీటిలో ఏది ఎలా పొదుపు చెయ్యను?

అయినా ... బంగారీ! పత్రికలో ఒక వార్త చదివాను. పార్లమెంటులో మంత్రి గారు ప్రకటించారట. ధరలు గతంలో పెరిగినంత వేగంగా పెరగటం లేదట నిజమేనా? ఆశగా అడిగాడు వెంకయ్య.

గొంతుదాకా మునిగిన మనిషికి, ఇప్పటిదాకా నిముషానికి అడుగు పెరిగిన వరద మట్టం ఇప్పుడు అంగుళం మాత్రమే పెరుగుతున్నదని చెబితే ఆ మునుగుతున్న మనిషి ఆలోచనలెలా ఉంటాయో చెప్పగలవా వెంకయ్యా?

"బాగుంది. ఇప్పుడా మరుక్షణమా? అని చావుబతుకుల్లో ఉన్నవాణ్ణి బ్రతికించుకునే మార్గం చూడాలిగానీ, నిముషానికి అంగుళం మాత్రమే పెరుగుతున్నదంటే రెండుమూడు నిముషాల్లో చావబోతున్నావని చెప్పడమే కదా! అయినా ధరల విషయం వదిలి వరదల్లో పడ్డావేమయ్యా?

"పెరిగిన ధరలకు ఇప్పటికే బిల్లుగుల్లయి పోతున్నది. ఇప్పుడు వేగంగా పెరిగితేనేమి? పెరిగిన ధరలమీద అదనంగా పెరగడమే కదా! ధరలు తగ్గించే విషయం అటుంచి మెల్లగా పెరుగుతున్నాయంటే ఏం లాభం? అమాయక జనాన్ని నమ్మించేందుకు ప్రభుత్వం వేసె ఎత్తుగడే ఇది"

"ప్రభుత్వ లెక్కల ప్రకారమే గత సం॥ఏప్రిల్-జూలై మాసాలకన్నా ఈ సం॥ అదే కాలంలో ధరలు బాగా పెరిగాయి. పైగా నిత్యజీవితావసర వస్తువుల ధరలు ఇంకా పెరిగాయి. గత సం॥ ఇవి 7% పెరిగితే ఈ సం॥ ఇవి 9.1% పెరిగాయి. పారిశ్రామిక వస్తువుల ధరలు ఇంకా విపరీతంగా పెరిగాయి. గత సం॥ 4.6% పెరిగిన వీటి ధరలు ఈ సం॥ 9% పెరిగాయి గత సం॥ 4.6 శాతం పెరిగిన వీటి ధరలు ఈ సం॥ 9 శాతం పెరిగాయి. గత సం॥ టోకు ధర సూచీ 4.2 శాతం పెరగ్గా ఈ సం॥ అది 8.7 శాతం పెరిగింది చిల్లర ధరలకిక అదుపే లేదు. వినిమయ ధరలు సూచీ 9.8 శాతం పెరిగింది" బాగా చెప్పగల్గాననుకున్నాడు బంగారయ్య.

వెంకన్నా! నాలాంటి వాడేనాడు. పాపం సుబ్బారావులాంటి ప్రభుత్వోద్యోగి కూడా ధరలపెరుగుదలకు తట్టుకోలేకపోతున్నాడు గతంలో పియర్స్, సింథాల్ సబ్బే వాడేవాడు. ఇప్పుడు ఆరెంటూ మానేసి రెక్సోనా లైఫ్‌బాయ్ రెండూ కొంటున్నాడు. నీలాంటి పెద్దమనుషులొస్తే రెక్సోనా ఇస్తాడు. తాను మాత్రం లైఫ్‌బాయ్ వాడతాడు. అవునూ ... ప్రభుత్వం మాత్రం ఏం చెయ్యగలదు? కరువులు, వరదలు తప్పవా మనకు? తనకు తానే సమాధానం చెప్పుకున్నాడు.

కంటికి రెప్పలాగా, ధరల విషయంలో ప్రభుత్వం కూడా ప్రజలకు అలాంటిదేనని నేను చదువుకున్న రోజుల్లో పాఠాల్లో చెప్పేవారు.

నువ్వు కాదంటావేంటి?

వెర్రి వెంకయ్యా! ఇరవై యొకటో శతాబ్దంలో కూడా ఇదే సూత్రమట్రా? ఇపుడు ప్రభుత్వమే "ప్రజాశ్రేయస్సుకోసం" ధరలు పెంచుతున్నది. పెట్రోలు, బొగ్గు, గ్యాసు, విద్యుత్తు, పంచదార, రవాణా చార్జీలు విపరీతంగా పెంచింది కేంద్ర ప్రభుత్వం. ఇంకో విషయం తెలుసా? ప్రపంచమంతా పెట్రోలుధర తగ్గితే, పెంచిన ఘనత దక్కింది మాత్రం రాజీవ్ ప్రభుత్వానికే. సహజంగానే ఇక అన్నిధరలూ పెరిగాయి.

ఆదా సంగతి? బంగారీ! ఓవక్క జీతం పెంచినట్టే పెంచి మరోపక్క ప్రభుత్వమే ధరలుపెంచి డబ్బు వాపసు తీసుకుంటున్నదన్న మాట. అంటే ధరల పెరుగుదల నరికట్టకుండా జీతం ఎంత పెరిగినా ఫలితం లేదన్నమాట.

అవును వెంకయ్యా! అందుకే జీతం పెంచమనడంతో బాటు ధరలు తగ్గించాలని కూడా పోరాడాలి. ఇందుకోసం ఇతర ప్రజలతో కలిసి కృషిచేయాలి.

ధన్‌బాద్‌లో సిఐటియు జనరల్ కౌన్సిలు

సి. ఐ. టి. యు జనరల్ కౌన్సిలు సమావేశం 1988 సెప్టెంబరు 23 నుండి 25 వరకు బీహార్‌లోని బొగ్గు గనుల కేంద్రం ధన్‌బాద్‌లో జయప్రదంగా జరిగింది. 1987 మేలో బొంబాయిలో జరిగిన సి. ఐ టి యు అఖిల భారత మహాసభ అనంతరం జరిగిన సి. ఐ. టి. యు జనరల్ కౌన్సిల్ సమావేశమిది. జనరల్ కౌన్సిల్ సభ్యులు 210 మంది, ఆఫీసు బేరర్సు 17 మందితోపాటు ప్రత్యేక ఆహ్వానితులుగా మరో 27 మంది యీ సమావేశానికి హాజరయ్యారు. ముందు రోజు అఖిల భారత శ్రామిక మహిళల కో ఆర్డినేషన్ కమిటీ విస్తృతసమావేశం జరిగింది. ఇతర మహాసభల వత్తిడి కార్యక్రమాలవల్ల కొందరు హాజరు కాలేకపోయారు. కామ్రేడ్ పర్సా, నేను, పూర్ణ, జార్జి మన రాష్ట్రం నుండి హాజరయ్యాం.

ధన్‌బాద్ పశ్చిమబెంగాల్ సరిహద్దులలో బీహార్ రాష్ట్రంలోవున్న బొగ్గు గనుల కేంద్రం. హౌరానుండి బర్ద్వాన్, దుర్గాపూర్, అసన్‌సోల్ (పశ్చిమ బెంగాల్‌లోని బొగ్గుగనుల కేంద్రం)ల గుండా ధన్‌బాద్ రైలులో చేరాము. హౌరా రైల్వేస్టేషన్‌లో వెళ్ళేటప్పుడు, తిరిగి వచ్చేటప్పుడు కలకత్తా సి. ఐ. టి. యు కార్యకర్తలుండి ఆయా రాష్ట్రాలనుండి వెళ్ళిన జనరల్ కౌన్సిల్ సభ్యులకు ప్రయాణ యిబ్బందులు లేకుండా చూశారు

ధన్‌బాద్‌లో సి. ఐ. టి. యు జనరల్ కౌన్సిల్ జరుపుటకు అక్కడ సి ఐ.టి.యు కార్యకర్తలు అనేక ఆటంకాలను యెదుర్కొన్నారు. విరాళాలు వసూలుచేయుటకు, ప్రచార సన్నాహాలకు స్వేచ్ఛ లేకుండా కాంగ్రెస్ గూండాలు, పోలీసు అధికారులు, యజమానులు కుమ్మక్కు అయ్యారు. తప్పుడు రిపోర్టులలో ఇద్దరు సి.ఐ.టి.యు కార్యకర్తలను అరెస్టుచేసి జైళ్ళలో నిర్బంధించారు. అయినప్పటికి యీ అవరోధాలను అధిగమించి సి ఐ.టి.యు జనరల్ కౌన్సిలు జయప్రదంగా జరుపుటకు అన్ని యేర్పాట్లు గావించారు. జనరల్ కౌన్సిలు సమావేశం కొరకు ప్రత్యేకంగా నిర్మించిన చక్కని హాలులో మొదటి రోజు భారీ వర్షంలో సహితం సమావేశం నిరాటంకంగా జరిగింది.

సి ఐ. టి. యు జనరల్ కౌన్సిలు సమావేశం పతాకావిష్కరణ, మృతవీరులకు పుష్పాంజలి ఘటించి అమరులకు జోహార్లు అర్పించటంతో ప్రారంభమైంది. కార్మికోద్యమ నిర్మాత, సి. ఐ. టి. యు సంస్థాపకుల్లో ముఖ్యులు తొలి ప్రధాన కార్యదర్శిగా చాల సంవత్సరాలు పనిచేసిన కామ్రేడ్ పి. రామమూర్తి గారి మృతికి, పశ్చిమ బెంగాల్ కార్మికోత్యమంలో ముఖ్యులు, మాజీ కార్మిక శాఖామంత్రి కృష్ణపాద ఘోష్ మృతికి, యిటీవల కాలములో మృతి చెందిన నాయకులు, కార్యకర్తలకు సమావేశం జోహార్లు అర్పించింది.

సి. ఐ. టి. యు అధ్యక్షులు కామ్రేడ్ బి. టి. రణదివే అధ్యక్షోపన్యాసంలో నేటి జాతీయ, అంతర్జాతీయ ఆర్థిక, రాజకీయ పరిణామాలను, కార్మిక వర్గ కర్తవ్యాలను జనరల్ కౌన్సిలు దృష్టికి స్పష్టంగా తీసుకొచ్చారు.

కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వ విధానాలు ముఖ్యంగా ప్రధాని రాజీవ్‌గాంధీ పాలన నిరంకుశ దిశలో పయనిస్తోందని అందుకు ఉదాహరణ 59 వ రాజ్యాంగ సవరణ, త్రిపుర అసెంబ్లీ ఎన్నికలు తారుమారు, అక్కడ సాగిస్తున్న హత్యాకాండ, పార్లమెంటు ముందుకు వచ్చిన కార్మిక వ్యతిరేక బిల్లులు, యిటీవల ప్రెస్‌బిల్లును ప్రస్తావించి ప్రజాస్వామ్యమంటే కేవలం 5 సంవత్సరాల కొకసారి ఓటు వేయటం తప్ప నిరంకుశ అధికార యంత్రాంగంపై యే కంట్రోలు లేని స్థితిగా తయారైందన్నారు. బీహారులో ఆదివాసులు, హరిజనులపై సాగుతున్న హత్యాకాండ ఏం ప్రజాస్వామ్యమని ప్రశ్నించారు. నిరుద్యోగ సమస్య తీవ్రతను ప్రస్తావిస్తూ పనిచేసే హక్కు, లేక నిరుద్యోగభృతి సాధనకై కార్మికవర్గం పెద్ద ఉద్యమాలను నిర్మించాలని కోరారు. ఆర్థిక సంక్షోభం పరిశ్రమల మూసివేత, కార్మిక వర్గ దీర్ఘకాలిక పోరాటాలను ప్రస్తావించి సి. ఐ. టి. యు యూనియన్లు పోరాటాల్లో ముందుండడమే గాకుండా, కార్మికవర్గ చైతన్యస్థాయిని గూడా గమనంలో వుంచుకొని అనవసరమైన పెట్టుగడలతో [illegible] సాగించడం, ఐక్యతను కాపాడు [illegible], విశ్వాసాలు మొక్కబోకుండా జాగ్రత్త వహించాలని చెప్పారు. కార్మికవర్గ అంతర్జాతీయ కర్తవ్యం శాంతి పోరాటం ప్రాముఖ్యత గురుచేస్తూ దాంతోపాటు వర్గపోరాటం విడనాడే భ్రమలు ఉండగూడదని చెప్పారు.

సి.ఐ టి.యు జనరల్ సెక్రటరీ కామ్రేడ్ సమర ముఖర్జీ 30 పేజీల వివరణాత్మక నివేదిక యిచ్చారు. దేశంలో పరిశ్రమల మూసివేత, లాకౌట్లు, రిట్రెంచ్‌మెంట్లు సంఖ్యా వివరాలతో పేర్కొని యిది 1934 నాటి ఆర్థిక మాంద్యాన్ని గుర్తు చేస్తోందన్నారు. ప్రభుత్వ దివాళాకోరు విధానాలు, యాజమానుల దాడులవల్ల యే విధంగా లక్షల సంఖ్యలో పని రోజులు హెచ్చు నష్టం సంభవించుతుందీ సోదాహరణగాదా వివరించారు. 1987 డిశెంబరు 9 ర్యాలీ, 1988 మార్చి 15 బంద్, పబ్లిక్ సంస్థల 3 రోజుల సమ్మె, బొగ్గుగని కార్మికులు వారం రోజుల సమ్మె పోరాటాలలో సి. ఐ. టి. యు ప్రముఖ పాత్రలను ప్రస్తావించారు. ఐక్యపోరాటాలు, సి.ఐ.టి.యు. ప్రతిష్ట పెరుగుదల కనుగుణంగా సి ఐ టి యు సభ్యత్వం పెంపు కర్తవ్యాన్ని జనరల్ కౌన్సిల్, సిఐటియు యూనియన్లు చేబట్టాలని గుర్తుచేశారు.

జనరల్ సెక్రటరీ రిపోర్టుపై అన్ని రాష్ట్రాల నుండి సభ్యులు చర్చల్లో పాల్గొన్నారు. వామపక్ష ప్రభుత్వాలున్న పశ్చిమ బెంగాల్, కేరళలలో కార్మికవర్గం యెదుర్కొంటున్న సంక్లిష్ట కర్తవ్యాలను, ఆ ప్రభుత్వాలు కార్మికవర్గ హక్కులు కాపాడేందుకు చిత్తశుద్ధితో చేస్తున్న ప్రయత్నాలను, కేంద్ర ప్రభుత్వ దివాళాకోరు విధానాల దుష్ఫలితా[illegible] రాష్ట్రాల ప్రతినిధులు

ఎత్తి చూపుతూ, కార్మికవర్గ పోరాటాలలో సిఐటియు ప్రముఖ పాత్రను కౌన్సిలు దృష్టికి తెచ్చారు. త్రిపుర, పంజాబులలో సాగుతున్న హత్యాకాండల నెదుర్కొని నిలబడుతున్న తీరును ఆ రాష్ట్రాల సభ్యులు వివరించారు. ఆయా రాష్ట్రాల ప్రతినిధులు రిపోర్టుల్లో, సిఐటియు ఆధ్వర్యాన సాగిస్తున్న ఐక్యపోరాటాలు, విజయాలు, ఆటంకాలు, కర్తవ్యాలను పేర్కొనటం జరిగింది. సిఐటియు ప్రతిష్ట, పురోగమనం ప్రతిబింబించింది.

సి. ఐ. టి. యు. జనరల్ కౌన్సిలు ప్రాముఖ్యం గల కొన్ని తక్షణ కర్తవ్యాలను పేర్కొన్నది. కేంద్ర ప్రభుత్వ టెక్స్టైల్ పాలసీవల్ల తీవ్రదుస్థితికి గురైన టెక్స్టైల్ పరిశ్రమలో మూసివేతలు, రిట్రెంచ్‌మెంటుకు వ్యతిరేకంగా అక్టోబరు 8, 9 తేదీలలో ఐక్యంగా జరుగు అఖిల భారత టెక్స్టైల్ సదస్సును (కాన్పూరు) జయప్రదం చేయాలని పిలుపివ్వబడింది.

నవంబరులో ఢిల్లీ ఉత్తరాది రాష్ట్రాలలో కనీస వేతనాల పెంపుకై జరుగనున్న సమ్మెను జయప్రదం చేయాలని, అదే సందర్భంగా దేశవ్యాపితంగా కూడా కనీస వేతనాల సమస్యపై ఆందోళన గావించాలని నిర్ణయించబడింది.

నేషనల్ కాంపెయిన్ కమిటీ, అఖిల భారత ఫెడరేషన్లు సంఘాల అఖిలభారత సదస్సు పిలుపు ననుసరించి పార్లమెంటు ముందున్న కార్మిక వ్యతిరేక బిల్లుల ఉపసంహరణకై దేశవ్యాపిత సమ్మెకు సిద్ధంగా వుండాలని సి.ఐ.టి.యు. యూనియన్లను జనరల్ కౌన్సిలు ఆదేశించింది.

త్రిపురలో వామపక్ష ప్రజాతంత్ర శక్తులపైన, కార్మికులపైన, కష్టజీవులపైన గిరిజనులపైన సాగుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్బంధకాండను అత్యాచారాలను ఖండిస్తూ దేశవ్యాపితంగా నిరసన వ్యక్తం చేయాలని, వాటికి గురౌతున్న కష్టజీవులకు సంఘీభావం తెలుపాలని జనరల్ కౌన్సిలు నిర్ణయించింది.

గ్రామిక మహిళలను, అసంఘటిత కార్మికులను సంఘటిత పర్చేందుకు సి.ఐ.టి.యు. యూనియన్లు నిరంతర కృషి గావించాలని గురుచేయబడింది.

నిర్మాణపరంగా చేసిన నిర్ణయాల్లో ఖాళీగా వున్న ఆఫీసు బేరర్ల స్థానాలు రెండింటికి గాను కామ్రేడ్స్ జీవన్‌రామ్ (పబ్లిక్ సెక్టార్) కామ్రేడ్ కనయ్‌బెన (రైల్వే) లను ఆఫీసు బేరర్లుగాను, రాజస్థాన్ నుండి కామ్రేడ్ శుక్లాను జనరల్ కౌన్సిలుకు కోఆప్టు చేయబడ్డారు. జమా - ఖర్చులు ఆమోదించ బడ్డాయి. అర్హతల కమిటీ రిపోర్టు ననుసరించి నూతనంగా 204 యూనియన్లు అనుబంధం ఒకలక్షా ఒకవేయి ముప్పదిఏడు సభ్యత్వం ఆమోదించబడింది మరో 30 యూనియన్లు అప్లికేషన్లను అర్హతలు పూర్తి చేయబడ్డాక ఆమోదించుటకు అంగీకరించబడింది.

తీర్మానాలు

బీహారులో సెప్టెంబరు 6 నుండి సాగుతున్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమ్మెను బలపరుస్తూ జనరల్ కౌన్సిలు తీర్మానించింది.

శాంతిసమస్యపైన ముఖ్యమైన తీర్మానం ఆమోదిస్తూ కేవలం 5 శాతం మీడియం రేంజి మిసిలీ ఆయుధాలు ధ్వంసంకు ఆమోదించినంత మాత్రాన్నే శాంతి ఒనగూరదని శాంతి పరిరక్షణకై నిరంతర పోరాటం సాగించాలని తీర్మానించబడింది.

పబ్లిక్ సెక్టార్‌ను నీరుగార్చి, ప్రైవేటీకరణకై కేంద్ర ప్రభుత్వం సాగిస్తున్న చర్యలను తీవ్రంగా ఖండిస్తూ తీర్మానించబడింది.

జనరల్ కౌన్సిలు ముఖ్యమైన అనేక తీర్మానాలు ఆమోదించుతూ ఆఫీసు బేరర్లు వాటికి తుదిరూపమిచ్చి ప్రకటించాలని నిర్ణయించింది.

జనరల్ కౌన్సిలు సందర్భంగా సెప్టెంబరు 24న ధన్‌బాద్‌లో 10 వేల మందిలో గొప్ప బహిరంగసభ జరిగింది. ఆ సభకు బొగ్గుగని కార్మికులనేక మంది అరుణ పతాకాలతో చిన్న చిన్న ప్రదర్శనలుగా తమ ప్రాంతాలనుండి, అలాగే వాహనాల పైన, రావడమేగాక, ఆదివాసీలు, హరిజనులు తమ సాంప్రదాయక దుస్తులు, డప్పులు, అంబులతో ప్రదర్శకులుగా పాటలతోను, నినాదాలతోను వచ్చి సభలో పాల్గొన్నారు. సభకు స్థానిక బొగ్గుగని కార్మిక నాయకులు కామ్రేడ్ ఎ. కె. రాయ్ అధ్యక్షత వహించారు, స్థానిక కార్మిక నాయకుడు కామ్రేడ్ బక్షి, సి ఐ టి.యు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ చండీ ప్రసాద్ నాయకులకు స్వాగతం చెప్పారు. సి ఐ.టి యు. అధ్యక్షులు కామ్రేడ్ బి.టి. ఆర్. ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సమర ముఖర్జి కేరళ రాష్ట్ర వామపక్ష ప్రజాతంత్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి కామ్రేడ్‌నయనార్, పశ్చిమ బెంగాల్ కార్మికశాఖా మంత్రి కామ్రేడ్ శాంతిఘటకలు బహిరంగ సభలో ఉపన్యసించారు సభ జయప్రదంగా ముగిసింద. దేశంలో నేడు కార్మికవర్గం యెదుర్కొంటున్న అత్యవసర, తక్షణ కర్తవ్యాల సందర్భంగా ధన్‌బాద్‌లో సి ఐ.టి.యు. జనరల్ కౌన్సిలు సమావేశం కావటం, తగు నిర్ణయాలు గైకొనటం కార్మికోద్యమ అభివృద్ధికి తోడ్పడుతుంది.

ప్రదర్శనలు

కృష్ణనగర్ సిమెంట్ ఫ్యాక్టరీలో 26 మంది కార్మికులను పర్మినెంట్ చేసేందుకై మేనేజిమెంటు గత ఏడాది ఏప్రిల్ 3న యూనియన్‌తో ఒప్పందం చేసుకున్నప్పటికీ యూనియన్‌తో సరైన సంప్రదింపులు జరపలేదు. యూనియన్‌తో అదివరకు కుదుర్చుకున్న ఒప్పందం గురించి తనకేమీ తెలియదన్నట్లు ఒక్కమాట చెప్పేసి వెళ్ళిపోయారు.

ఇటువంటి నిరంకుశ మేనేజిమెంట్ మొండి వైఖరికి నిరసనగా కార్మికులు వారం రోజులు ఆందోళన జరిపి, ప్రదర్శనలు నిర్వహించారు. రిలే నిరహార దీక్షలు నిర్వహించారు. అయినప్పటికీ యాజమాన్యం నిమ్మకు నీరెత్తినట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. ఇలాగే వుంటే భవిష్యత్‌లో జరగబోయే పరిణామాలకు బాధ్యతయాజమాన్యందే అవుతుందని కె.సి. వర్కర్స్ యూనియన్ స్పష్టం చేసింది.

o o o

అఖిల భారత బాంక్ ఉద్యోగుల సమాఖ్యల పిలుపు మేరకు వేతన సవరణలు వెంటనే అమలు జరపాలని కోరుతూ సెప్టెంబర్ 23వ తేదీన చీరాల పట్టణ వీధులలో బాంకు ఉద్యోగులు ప్రదర్శన జరిపారు.

ఆర్.టి.సి. రెగ్యులేషన్స్‌ను కోర్టులో సవాలు చేసిన స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్

ఏ పి.యస్ ఆర్.టి సి.లో ఉద్యోగుల సర్వీసు రెగ్యులేషన్స్, కాంటాక్టు రెగ్యులేషన్స్, లీవ్ రెగ్యులేషన్స్‌లలో కొన్ని క్లాజులు అనేక చట్టాలకు, రాజ్యాంగం లోని హక్కులకు భిన్నంగా వున్నాయి

ఉదా. ఆర్. టి. సి. రెగ్యులేషన్స్ ప్రకారం రోజువారి వేతనంపై నియమించబడినవారు సంస్థ ఉద్యోగులుగా పరిగణించబడరు. వారికి రెగ్యులేషన్స్ వర్తించవు.

కాని ఏదైన చిన్న పొరపాటు జరిగినా మరల ఈ రెగ్యులేషన్స్‌లోని క్లాజుల నుపయోగించే శిక్షిస్తారు.

అయితే ఇండస్ట్రియల్ ఎంప్లాయిమెంట్ చట్టం 1946 ప్రకారం రోజువారి వేతనంపై నియమించబడినా, బదిలీ పద్ధతి మీద నియమించబడినా, టెంపరరీ పద్ధతినైనా, అప్రెంటిస్ అయినా వీరందరూ కార్మికుల క్రిందే లెక్క.

2 ఆర్.టి సి. కార్మికుడు అనారోగ్యమునకు గురైతే తనకు సమీపంలో నున్న లేక తనకు నచ్చిన డాక్టరు వద్ద వైద్యం చేయించుకునే అవకాశం రెగ్యులేషన్ ప్రకారం వుంది కాని సదరు సర్టిఫికెట్‌ను అధికారులకు అందజేసినా అవి తప్పుడు సర్టిఫికెట్ అని, సదరు కాలంలో అతను [illegible] గైర్హాజరయినట్లుగా చెప్పి [illegible] ఈ రెగ్యులేషన్ నుపయోగించి.

3 ఒక కార్మికునిపై ఏదైనా ఆరోపణ [illegible] చేసినప్పుడు దాని ఆధారంగా చార్జిషీటు [illegible] అధికారి సదరు ఆరోపణకు సంబంధించిన కాపీలను చార్జిషీటుతో జతచేసి ఇవ్వరు. సి సి.ఎ. రెగ్యులేషన్స్ 12 (5) ప్రకారం కాపీలను ఇవ్వమని అడిగేహక్కు కార్మికులకున్నది. కాని అదే సెక్షన్ 12 (5) (ఎ) (బి) ప్రకారం ఏవి అవసరమో, ఏవి అనవసరమో నిర్ణయించే నిరాకరించే అధికారం డిపో/యూనిట్ అధికారులకు ఉంది.

4. ఒక డ్రైవరు విధి నిర్వహణలో నుండగా బస్ టైరుకి డామేజి అయితే దానికి డ్రైవర్ "రాష్ మరియు నెగ్లిజెంట్"గా బంధించి నడిపించుటవల్లనే టైరుకు నష్టం జరిగిందని ఇది కాంట్రాక్టు రెగ్యులేషన్స్ 28 lxl ఎ) ప్రకారం లేదా 27 XIII ప్రకారం మిస్ కాండక్టు అని శిక్ష విధించవచ్చు.

ఆర్.టి సి కార్మికులు రాజకీయాలలో పాల్గొనకూడదు. రాజకీయాలలో పాల్గొనడం అంటే కార్మికుని సంబంధించిన వస్తువుల మీదగాని, ఇంటి గోడల మీద గాని ఏ రాజకీయ పార్టీ నినాదల గాని గుర్తుగాని ఉన్నా ఆ కార్మికుడు రాజకీయాలలో పాల్గొన్నట్టే లెక్క.

భారతీయ పౌరుడు ఎవరైన రాజకీయ పార్టీని ఏర్పాటు చేసుకోవచ్చు, లేదా ఏ రాజకీయలోనైనా చేరవచ్చు అనే రాజ్యాంగపు హక్కుకు ఇది విరుద్ధం.

పైన తెల్పినవి కొన్ని మాత్రమే. ఇంత దుర్మార్గమైన [illegible] చిత్రహింసించే ఆర్.టి సి. రెగ్యులేషన్స్‌ను గురించి ఇప్పటి వరకు ప్రధాన సంఘాలు రెండూ కూడ పట్టించుకున్న పాపన పోలేదు.

ఆర్.టి సి. స్టాఫ్ మరియు వర్కర్స్ ఫెడరేషన్ ఏర్పడినప్పటి నుండి ఈ మౌలికమైన రెగ్యులేషన్స్ మార్పుకు ప్రయత్నిస్తూ వస్తుంది. చివరగా 23-9.88న రెగ్యులేషన్‌లో అనేక చట్టవ్యతిరేక రాజ్యాంగ [illegible] క్లాజులను హైకోర్టులో సవాలు [illegible] జరిగింది,

అయితే ఆ నష్టం ఎలా జరిగిందీ అందుకు కారణాలేమిటి విచారించకుండా ఎట్టి ఆధారం లేకుండా డ్రైవర్ "రాష్ మరియు నెగ్లిజెంట్ డ్రైవింగ్" వలననే జరిగిందని శిక్షలు విధిస్తున్నారు రెగ్యులేషన్ నుపయోగించి సహజ న్యాయ సూత్రాలకు ఇది విరుద్ధం. ఆరోపణ నిర్దిష్టంగా వుండాలి. అది రుజువు చేయబడాలి. అప్పుడే శిక్ష విధించాలి సహజ న్యాయ సూత్రాల ప్రకారం.

5. ఆర్.టి.సి. కార్మికులు వారి కుటుంబ సభ్యులు కాని కంట్రోలింగ్ అధికారి అనుమతి లేకుండా ఏ పరిస్థితులలో కూడా ఎలాంటి బహుమతులు తీసుకోకూడదు. కాండక్ట్ రెగ్యులేషన్ సెక్షన్ 14 (1).

ఇది భారత రాజ్యాంగంలో కల్పించబడిన మత స్వేచ్ఛకి విరుద్ధం

6. ఆర్ టి సి. కార్మికుడు తన సంస్థ పాలసీలను కాని, భారత ప్రభుత్వ పాలసీలను కాని, భారత ప్రభుత్వం సంబంధాలు కలిగివున్న మరే విదేశీ ప్రభుత్వ పాలసీలను కాని విమర్శించ కూడదు. కాండక్టు రెగ్యులేషన్స్ 10 (1) (ఎ) (బి) (సి).

ఇది ప్రాధమిక హక్కు అయిన వాక్, సభా, పత్రికా స్వాతంత్ర్యాలకు విరుద్ధం.

ఐ.యల్.ఓ. కు సి.ఐ.టి.యు. ఫిర్యాదు

ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో అక్రమ పద్ధతుల్లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం త్రిపుర రాష్ట్రంలో సి.ఐ.టి.యు. ట్రేడ్ యూనియన్లపై దాడులు ప్రారంభి[illegible] అంతర్జాతీయ కార్మిక సంస్థకు ఐ ఎల్ ఓ ఫిర్యాదు చేసింది. [illegible] కాంగ్రెస్ [illegible] యూనియన్ [illegible] హక్కుల పైన దాడులు జరుపుతున్నదని ఫిర్యాదులో పేర్కొంటూ తేటతెల్లంగా అనేక ప్రకటనలను ఉదహరించింది. ఈ ఫిర్యాదును 1468 వ నంబరు కేసుగా నమోదు చేసుకొన్నట్లు ఐ ఎల్.ఓ. తెలియ చేసింది.

ట్రేడ్ యూనియన్ ఆఫీసులను బలవంతంగా ఆక్రమించుకోవటం, కార్యకర్తలను కొట్టటం ఇండ్లు తగలబెట్టటం, లూటీ చేయటంతోపాటు గిరిజన మహిళలపై మూక ఉమ్మడిగా మానభంగాలు జరిపారనీ, సకాలంలో యాన్యువల్ రిటర్న్స్ అందచేయలేదనే నెపంతో యూనియన్ల రిజిస్ట్రేషన్ అన్యాయంగా రద్దు చేయబడిందనీ పిర్యాదులో పేర్కొనబడినది.

ఇతర రాష్ట్రాల్లో

హిమాచల్ ప్రదేశ్ : రాష్ట్రమంతటా కార్మిక పోరాటాలు సి.ఐ.టి.యు నాయకత్వాన ఉధృతంగా సాగుతున్నాయి. కనీస వేతనాలు అమలు చేయాలంటూ ఈ ఏడాది ఏప్రిల్ నుంచీ సమ్మెలు జరుగుతున్నాయి. పోలీసుల నిర్బంధకాండ విచ్చలవిడిగా అమలు జరుగుతోంది. యాజమాన్యాలు వందల కొలదీ కార్మికులను డిస్మిస్ చేస్తున్నాయి. లాకౌట్లు ప్రకటిస్తున్నాయి.

సోలాన్ జిల్లాలో 5000 మంది కాంట్రాక్టు కార్మికులు సి.ఐ.టి.యు నాయకత్వాన సంఘటితపడి తమ హక్కులపై పోరాడుతున్నారు. ఐ.ఎన్.టి.యు.సి క్రింద వున్న వారు ఇప్పుడు సి.ఐ.టి.యు. ను ఆశ్రయించారు.

నల్ల బిల్లుకు వ్యతిరేకంగా పారిశ్రామిక కేంద్రాలలో గేటుమీటింగులు, ప్రదర్శనలు జరిగాయి. కార్మిక మహిళల సమావేశం ఆగష్టు 6 న జరిగింది. మహజర్లపై సంతకాల కార్యక్రమం చేపట్టారు.

ఒరిస్సా : జనరల్ ఇన్సూరెన్సు మేనేజిమెంటు రూర్కెలా, భువనేశ్వర్, కటక్ పట్టణాల్లోగల తమ ఆఫీసుల్లో మైక్రో ప్రాసెసర్లను ప్రవేశపెట్టింది. ఉద్యోగులు తీవ్రంగా ప్రతిఘటించడంతో భువనేశ్వర్ లో క్రాప్ సెల్ నుండి ఉపసంహరించటానికి అంగీకరించింది. సి.ఐ.టి.యు తో సహా ఇతర ట్రేడ్ యూనియన్ సంస్థలు జి.ఐ.సి. ఉద్యోగులకు అండగా నిలిచారు.

ఫ్యాక్టరీలు మరల మూతపడే ప్రమాదముందనీ కాబట్టి నిరంతరం జాగరూకతతో వుండాలని హెచ్చరించారు.

○ ○ ○

తమిళనాడు : ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఉద్యోగుల మహాసభ, జనరల్ ఇన్సూరెన్స ఉద్యోగుల మహాసభలు జరిగినవి. తమ సమస్యలను చర్చించి తీర్మానాలు చేయటంతోపాటు నల్లబిల్లులకు, 59 వ రాజ్యాంగ సవరణకు వ్యతిరేకంగా తీర్మానాలు ఆమోదించబడినవి.

నిరాయుధీకరణ కోరుతూ ఇన్సూరెన్సు ఉద్యోగుల సంఘం పిలుపుపై సంతకాల కార్యక్రమం సాగింది. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు. యూనియన్లు, రచయితల సంఘాలు తోడ్పాటునిచ్చాయి 5000 సంతకాలు సేకరించి ఢిల్లీ ద్వారా న్యూయార్క్ కు పంపించారు. నిరాయుధీకరణపై జరుగుతున్న ప్రత్యేక సభలో అందించేందుకు ఏర్పాటు చేశారు.

○ ○ ○

కర్నాటక : పవర్ బాయిలర్స్‌ను, సిమెంటు ఫ్యాక్టరీలకు యంత్రాలను ఎ.సి.సి. బాబ్ కాక్ కంపెనీ యూనిట్లు తయారు చేస్తాయి కర్నాటకలోని షాహాబాద్ లోను, పశ్చిమ బెంగాలులోని దుర్గాపూర్ లోను పై కంపెనీ యూనిట్లు వున్నాయి. రాజీవ్‌గాంధి ప్రభుత్వం విదేశాలనుంచి దిగుమతి చేసుకున్నందున పై రెండు యూనిట్లకు పని లేకుండా పోయింది. మూతపడ్డాయి. వీటిని తెరవాలంటూ పెద్ద ఎత్తున ఆందోళన సాగింది. పశ్చిమ బెంగాలు ప్రభుత్వమూ, సి ఐ టి.యు యూనియన్లు, యితర ప్రజాస్వామిక సంస్థలూ ఫ్యాక్టరీలు తెరవాలనే ఉద్యమానికి మద్దతు తెలిపాయి. కర్నాటక సి.ఐ.టి.యు 2000 మంది కార్మికులను ఢిల్లీకి పంపి ప్రధాని రాజీవ్ గాంధి ఆఫీసు ఎదుట ప్రదర్శనలు జరిపింది. చివరకు 20 నెలలు నిరంతరాందోళనతర్వాత కార్మికులు విజయం పొందారు. ఫ్యాక్టరీలు తెరవబడినవి. షాహబాద్ లో బ్రహ్మాండంగా విజయోత్సవ సభ జరిగింది. సి.ఐ.టి.యు ప్రధాన కార్యదర్శి సమీర్ ముఖర్జీ సభలో ప్రసంగిస్తూ రాజీవ్ గాంధి విధానాల పట్ల నిరంతరం మెలకువతో వుండాలని, గుత్త పెట్టుబడిదార్లకు అనుకూలమైన రాజీవ్ గాంధి మూలంగా యిందు తెరిచిన

హర్యానా : జిందా పట్టణంలో సంఘవ్యతిరేక శక్తులు జరుపుతున్న దాడులను నిరసిస్తూ కె సి బట్టల మిల్లు కార్మికులు కలెక్టరు ఆఫీసుకు ఆగష్టు 6 న ఊరేగింపుగా వెళ్ళారు. మహజరు యిచ్చారు. మేనేజిమెంటు జరిపిస్తున్న గూండా దాడులను ఖండించారు.

హిస్సార్ జిల్లా వ్యవసాయ కార్మికులు మహాసభ జరుపుకొని తమ సంఘాన్ని సి.ఐ.టి.యు కు అనుబంధం చేస్తూ తీర్మానించారు.

ఉత్తర ప్రదేశ్ : కాన్పూర్ జె.కె. జూట్ మిల్లులోని టెంపరరీ జూట్ వర్కర్స్ సి.ఐ.టి.యు నాయకత్వాన ఆగష్టు 18 న సమ్మె చేశారు. తమను ఖాయం చేయాలనేది ప్రధానమైన డిమాండు. ఈ సమ్మెతో మిల్లులోని పనిపూర్తిగా స్తంభించి పోయింది విద్యుచ్ఛక్తి సప్లయి లేదనే సాకు చూపి జె.కె. బట్టల మిల్లు మేనేజిమెంటు ఆగష్టు 16 న 2500 మంది కార్మికులకు లే ఆఫ్ ప్రకటించింది. లేబర్ కమీషనర్ ఆఫీసు దగ్గర బ్రహ్మాండమైన ప్రదర్శన జరిగిన తర్వాత కన్సిలియేషన్ ప్రకటించబడినది. సింగ్ ఇంజనీరింగ్ వ్యాగన్ ఫ్యాక్టరీని మేనేజిమెంటు ఆగష్టు 13 నుండి మూసివేసినట్లు ఆగష్టు 16 న ప్రకటించింది. 400 మందికి పనులు పోయాయి. లేబర్ కమీషనర్ ఆఫీసు దగ్గర ప్రదర్శన జరిపి మహజరు యిచ్చారు కార్మికులు.

చదవండి!

చదివించండి!

'కార్మికలోకం'

చందాదారులుగా చేరండి!

సం॥ చందా రు. 12/- లు

కార్మికుల పాలిట నరకం - అమెరికా

—ఆర్. సుధాభాస్కర్

40-50 సం॥ ల కాలంలో అమెరికాలో "గొప్ప సమాజాన్ని" నిర్మించాలని పాలక వర్గాలు ప్రకటించిన 2 సం॥ల్లోనే ఆపథకం కుప్పకూలి పోయింది. అమెరికన్ కాంగ్రెస్ లోని రిపబ్లికన్, డెమోక్రట్‌లు కలిసి పెద్ద పెద్ద కంపెనీలన్నిట్లోకి ద్వైపాక్షిక ఒప్పందాలు ఉండకుండునట్లు చట్టం చేశారు.

మన దేశంలో ఎస్మా చట్టం లాంటిది అమెరికాలో టాఫ్ట్-హార్లి చట్టం అని ఒకటున్నది. దాన్ని ఉపయోగించి 1966 లో ఆ దేశ అధ్యక్షుడు జాన్సన్ జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీలు సమ్మె విచ్ఛిన్నం చేశాడు. అప్పటికి వియత్నాం యుద్ధంలో ఉన్న అమెరికన్ సైనికులకు జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీ ఆయుధాలు తయారు చేస్తున్నది. కాబట్టి ఆ కంపెనీలో సమ్మె నిషేధించాడాయన. అదేవిధంగా స్టాట్‌ఫోర్డ్ లోని విమానాల కర్మాగారంలో, ఇండియా రాష్ట్రంలోని మెటలర్జికల్ కంపెనీలను పెద్ద పెద్ద సమ్మెల్ని విచ్ఛిన్నం చేశాడాయన. ఇది మచ్చుకే కొన్ని పెద్ద సమ్మెలు మాత్రమే.

60,000 మంది యువకుల్ని సభ్యులుగా చేర్చుకున్న "లేబర్ కార్ప్స్" అనే సంస్థ నెలకొల్పారు. గృహవసతి కల్పించి కొద్దిగా బత్తెం పడేస్తారు వారికి. కానిరోజు సైనిక శిక్షణ ఇవ్వబడుతుంది. కమ్యూనిస్టు వ్యతిరేకతను నూరిపోస్తారు. వీరిని సమ్మెల సందర్భంలో కార్మికుల పై ప్రయోగిస్తారు. రోజు వారి సమ్మెలపైకి పంపబడే గూండా గుంపులు. మేనేజిమెంట్ల సైన్యాలు కాక ఇది ప్రభుత్వమే నెలకొల్పిన ఏజెన్సీ అని గుర్తుంచుకోవాలి.

మరో ప్రక్క జాతీయ ఉత్పత్తిదారుల సంఘం (NAM), ఛాంబర్ ఆఫ్ కామర్స్ మొదలైన సంస్థలు కార్మికులపై మరింత గట్టి షరతులతో చట్టాలు తేవాలని వొత్తిడి తెచ్చినాయి. ఫలితంగా ఆనాటి అధ్యక్షుడు నిక్సన్ ఆయన తోటి సభ్యులు కలిసి అహోరాత్రులు కష్టించి చేసిన అనేక చట్టాలు. పరిశ్రమ మొత్తానికి కలిపిచేసే సమ్మెలపై నిషేధం, 30 రోజులకు మించి సమ్మె చేయరాదని శాసనం, నమ్మకద్రోహ చట్టాన్ని కార్మిక సంఘాలకు కూడ వర్తింప చేయటం, యూనియన్ల రాజకీయ కార్యకలాపాలపై నిషేధం, తప్పనిసరి మధ్యవర్తిత్వం. మొదలైనవి అందులో కొన్ని. పేరేదైనా ఇటువంటివి ఈ నాడు మనదేశంలో కూడ రాబోతున్నాయి కదా! రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనే ఏ ట్రేడ్ యూనియన్ లోను సభ్యులు కారాదని మొన్ననే బి.హెచ్.ఇ.ఎల్, మేనేజిమెంటు స్టాండింగ్ ఆర్డర్స్‌కు మార్పులు ప్రవేశ పెట్టింది. మనదేశం ముఖ్యంగా ప్రభుత్వరంగం ఎవరి అడుగజాడల్లో నడుస్తున్నదో అర్థమవుతున్నది కదా!

ఎక్కడైనా ఉద్యమంవల్ల మంచి వేతన ఒప్పందం చేసుకుంటే దాన్ని అమలు జరుప నివ్వని పరిస్థితి ఏర్పాటు చేశారు అమెరికన్ పాలకులు, కాస్ట్ ఆఫ్ లివింగ్ కౌన్సిల్ మరియు పేబోర్డును ఏర్పరిచారు. దాని సభ్యుల్లో ఒకడు జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీ అధ్యక్షుడు. "అక్రమమైన" ఒప్పందాలు చేసుకున్న మేనేజిమెంట్లకు ఆర్డరు నిరాకరించటమేగాక 5000 డాలర్లు జరిమానా విధిస్తుంది పై బోర్డు. అందువల్ల కష్టపడి సాధించుకున్న ఫలితాల్ని కూడ అనుభవించలేదు ఆదేశ కార్మిక వర్గం.

ఇన్ని అధికారాలు లేకపోయినా మన దేశంలోని బి.పి.ఇ సైంధవపాత్ర ఇదే పక్కా కదా!

వ్యత్యాసాల పెరుగుదల

జిమ్మికార్టర్ అధ్యక్షుడు కాగానే జీతాల మీద, ధరల మీద మరో "యుద్ధం" ప్రకటించాడు. కౌన్సిల్ ఆన్ వేజ్ అండ్ ప్రైస్ స్టెబిలిటి" ఏర్పాటైంది. కాని ఒక్క 1919 లో నిజవేతనలు 69 శాతం పడిపోగా కంపెనీలలాభాలు 1979లో 151 బిలియన్ డాలర్లు పెరిగినాయి. 1975 లెక్కల ప్రకారం అమెరికా మొత్తంలోని 1/5 భాగం కుటుంబాలు మొత్తంజాతీయ ఆదాయంలో 43. 4 శాతం పొందగా అతిపేద 1 5 భాగం కుటుంబాలు 4.3 మాత్రమే పొందినాయి.

1969 లో ఒక కార్మికుని సగటు ఆదాయం సంవత్సరానికి 6508 డాలర్లు. కాని సృష్టించిన విలువ ప్రతి డాలరు వేతనానికి 3 26 డాలర్లు. అమెరికన్ ప్రభుత్వ నివేదికలే ఈ క్రింది విషయాన్ని తెలియజేస్తున్నాయి. 1969 లో సగటు ఒక వారం వేతనం (పన్నుల తరువాత) 104,38 డాలర్లు. 11 సం॥రాల తరువాత 1980 లో 101.02 డాలర్లు. ఇదేసమయంలో కార్పొరేట్ పన్ను 48 శాతం నుంచి 36శాతానికి పడిపోయింది.

గరిష్ట జాతీయ ఉత్పత్తి 1000 బిలియన్ల డాలర్లు దాటిన అత్యంత ధనిక పెట్టుబడిదారి దేశం అమెరికా. కాని అక్కడ 1980 ల నాటికే 2 కోట్ల 50 లక్షల మంది ప్రభుత్వం సరఫరా చేసే ఉచిత భోజనాలు గంజి కేంద్రాలపై ఆధారపడి బ్రతుకుతున్నారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, పడిపోతున్న నిజవేతనాలు విపరీతమైన దోపిడి సాధారణ అమెరికన్ కార్మికునికి ఆ వ్యవస్థపై ఉండే భ్రమల్ని తొలగింపచేస్తాయి.

(మిగతా 16వ పేజీలో)

నిజామాబాద్ జిల్లా సభ

వర్క్ చార్జిడ్ ఉద్యోగుల, కార్మికుల జిల్లా సభ బోధన్‌లో శ్రీ పి. ప్రకాశరావు గారి అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కొండ్రగుంట వెంకటేశ్వర్లు గారు కార్మికవర్గ కర్తవ్యాలను వివరించారు. అనంతరం శ్రీ పి ప్రకాశరావు అధ్యక్షులుగా, శ్రీ గంగాధరప్ప కార్యదర్శిగా ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పంచాయితీ రాజ్ బ్రాంచి శాఖలకు నూతన కమిటీలు ఎన్నుకోబడ్డాయి.

యూనియన్ వార్తలు

గుంటూరు పట్టణం

స్తంబాల గరువులోని ట్రాన్స్ ఫ్యూజన్ లేబరేటరీలో సి.ఐ.టి.యు. అనుబంధ సంఘమైన ది ఫాక్టరీస్ వర్కర్స్ ఫెడరేషన్‌కు, యాజమాన్యానికి డి.సి.ఎల్. సమక్షంలో కార్మిక సమస్యలపై ఒక ఒప్పందం కుదిరింది. యూనియన్ గత 24 మాసాలుగా కార్మికుల సమస్యల పరిష్కారానికి అనేక విధాలుగా ప్రయత్నించినప్పటికీ ఫలితక లేకపోవడంతో శ్రీ కె. శివయ్య అనే కార్మికుడు ఆమరణ నిరాహార దీక్షకు పూనుకొన్నారు. సెప్టెంబర్ 17వ తేదీన ఒప్పందం కుదరడంతో శివయ్యకు డి సి.ఎల్. నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.

కార్మికులకు ప్రస్తుతం వున్న జీతాలపై రు. 150 పెంచేందుకు, 12 శాతం బోనస్, తొలగించిన కార్మికులను పనిలోకి తీసుకునేందుకు కార్మికులకు కనీస సౌకర్యాలను కల్పించేందుకు మాన్యుఫాక్చరింగ్‌లో 170 సీసాలు, ప్యాకింగ్‌లో మనిషి 1కి 45 సీసాలు, పోలింగ్‌లో 60 సీసాలు ప్రొడక్షన్ పెంచటానికి ఒప్పందం కుదిరింది. 1987 ఏప్రిల్ నుండి ఇప్పటి వరకు రావలసిన వేతన, బకాయిలు మొత్తం సుమారు రు. 1,65,000 చెల్లించటానికి యాజమాన్యం అంగీకరించింది. ఈ కాలంలోనే 37 మంది కార్మికులకు పర్మినెంట్ చేశారు. గతంలోనే మరో రు. 25 వేలు ఎరియర్స్ చెల్లించింది. ఇది కార్మికుల ఐక్యతకు, సి.ఐ.టి.యు. కృషికి మంచి విజయం దీనికి సహకరించిన అన్ని కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలకు యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీ ఈదా మాధవరెడ్డి, శ్రీ రామిశెట్టి బాలకృష్ణ ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు.

o o o

లారీ వర్కర్ల సభ

గుంటూరు జిల్లా లారీ అండ్ మోటారు ట్రాన్స్‌పోర్టు వర్కర్సు ఫెడరేషన్ ద్వితీయ మహాసభ అక్టోబరు 8 న గుంటూరులో జరిగింది

ఈ సభలో మోటారు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి శ్రీ కొండ్రగుంట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వాటి పరిష్కారానికి సంఘ కృషిని వివరించారు. సి.ఐ.టి యు రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీ మాధవరెడ్డి, పట్టణ నాయకులు శ్రీ కొండా రామిరెడ్డి, న్యాయవాది శ్రీ యం. పిచ్చయ్య తదితరులు మాట్లాడారు. 1988 ఫిబ్రవరి మాసంలో మోటారు కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రాయితీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సభ ఏకగ్రీవంగా తీర్మానించింది జిల్లా సి పి యం. కార్యదర్శి శ్రీ పుతుంబాక వెంకటపతి M.L.A గారు సందేశం యిచ్చారు.

అనంతరం శ్రీ యం. పిచ్చయ్య అధ్యక్షుడుగా, శ్రీ కొండారామిరెడ్డి ప్రధాన కార్యదర్శిగా మరి 17 మందితో నూతన కార్యవర్గం ఏర్పడింది.

ఐ.ఎల్.టి.డి.పై ప్రభుత్వం చర్య తీసుకోవాలి!

1979లో యంత్రాల ప్రవేశం మూలంగా డిపోల తర్వాత డిపోలు మూతవేస్తూ 20.000 మంది కార్మికులు నిరుద్యోగానికి నెట్టబడ్డారు. చీరాల, అనపర్తి, ఫ్యాక్టరీలలో పనిచేసిన 6000 మంది స్త్రీ కార్మికులు. పందలాది పురుష కార్మికులకు నేడు పనిలేదు. 7 సంవత్సరములుగా రిటైర్ అయిన వారికి బదిలీ హక్కు పోయింది.

లేబరు కమీషనరుగారు స్వయంగా అనపర్తి ఫ్యాక్టరీలో జరుగుతున్న నాన్-సీజన్" పనులు చూచారు. గతంకార్మికులు చేసే బేల్‌బోర్డ్సు రిపేరు, పోలిథిన్ సంచులు, పనులు బయట కాంట్రాక్టర్ల ద్వారా కాక. కార్మికులకే యివ్వాలని ఆదేశించారు. క్యాంటిన్-సెక్యూరిటీ లాంటి పనులు కాంట్రాక్టర్లద్వారా చేయించరాదని హెచ్చరించారు.

ఇప్పుడున్న 247 మంది నాన్‌సీజను కార్మికులు వివిధపనులు నిర్వహిస్తున్నారు. వీరి సంఖ్య 60 కి తగ్గించి, తతిమ్మా 187 మంది పనులకు కాంట్రాక్టర్ల ద్వారా చేయిస్తామని మేనేజిమెంటు వత్తిడి తెస్తున్నది.

ఒకవైపు వారంరోజులలో కమీషనరు గారి ముందు హైద్రాబాద్‌లో చర్చలుండగా 11 మంది కార్మికులను తమకంపెనీ డాక్టరువద్ద "వైద్య పరీక్షల" తంతు నడిపి మెడికల్ "డిస్‌చార్జి" అని 7-10-88 నుండి కంపెనీలో ప్రవేశించరాదని, చట్ట విరుద్ధంగా, వ్యవహరిస్తున్నారు. అలాగే మరో 8 మందిని 6 మాసాల బలవంతపు లీవు తీసుకోమని వత్తిడి తెస్తున్నారు. ఈ విధంగా దొడ్డి దారిని కార్మికులను బయటకు నెట్టాలనే మేనేజిమెంటు దుర్మార్గ చర్యలను ఐ.యల్.టి.డి వర్కర్సు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీ కొండ్రగుంట వెంకటేశ్వర్లు శ్రీ జి.ఎస్. బాలాజీదాస్ గార్లు ఖండించారు.

యూనియన్ వార్తలు

భద్రతలేని వ్యాగన్ వర్క్‌షాపు

గుంటుపల్లి దగ్గర రైల్వే వ్యాగన్ వర్క్‌షాపులో కార్మికుల ప్రాణాలకు భద్రత లేకుండా పోయింది. నాలుగునెలల క్రితం ఒక చార్జిమెన్ ప్రమాదంలో చని పోయాడు తిరిగి సెప్టెంబరు 29న మరొక కార్మికుడు పి. పలుమత్తై డ్యూటీలోనే మర ణించాడు. వరుసగా జరుగుతున్న యీ ప్రమాదాలు కార్మికుల్లో భయాందోళన వ్యాపించింది.

వర్కుషాప్ మేనేజర్ కార్మికుల భద్ర తపట్ల చూపుతున్న నిర్లక్ష్యాన్ని ఖండిస్తూ 4_10_1988 న గేటు మీటింగు ఏర్పాటు చేయబడినది. సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన యీ సభలో యూనియన్ నాయ కులు శ్రీ యుతులు యం.వి. సుబ్బయ్య, వి. ఉమామహేశ్వరరావు, పి. నాగ భూషణ, యస్.యం. సుభాని ప్రసంగిం చారు.

వర్కుషాప్ లోపలగల ఆరోగ్య కేంద్రంలో అంబులెన్సును ఎల్లవేళలా సిద్ధంగా వుంచాలని, డాక్టరును, సిబ్బందిని నియమించాలని, షాపులో భద్రతాచర్యలు తీసుకోవాలని, కార్మికుల పట్ల శత్రు భావంతో వ్యవహరిస్తూ అశాంతిని రెచ్చ గొడుతున్న మేనేజరును బదిలీ చేయాలనీ, కార్మికులను వర్కులోట్ నిర్ణయించి ఇన్ సెంటివ్ స్కీములను అమలు చేయాలని సభలో తీర్మానాలు నయబడినవి.

సి ఐ టి యు విస్తరణ

సి.ఐ.టి.యు కార్యకలాపాలు విశాఖ జిల్లా నర్సీపట్నం ప్రాంతానికి కూడ విస్త రించినందున ఆ ప్రాంతాల కార్యకర్తల సమావేశం అక్టోబరు 2 వ తేదిన ఏర్పాటు చేయబడినది. ఇరిగేషన్ డిపార్టుమెంటు పాలసతలీకరణకేంద్రం, ట్రైబల్‌వెల్‌ఫేర్ డిపార్టుమెంటు వర్క్ ఇనస్పెక్టర్సు యూని యన్ తదితర సంస్థల నుండి 100 మంది హాజరైనారు.

శ్రీ సి.హెచ్. నరశింగరావు, విశాఖ సి.ఐ.టి.యు. కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి సి.ఐ.టి యు. లక్ష్యాలను, దేశవ్యాపితంగా జరుగుతున్న ఉద్యమ పురోగతిని వివరిం చారు.

శ్రీ యం. రామకృష్ణ కన్వీనరుగా 13 మందితో కన్వీనింగ్ కమిటి ఏర్పడినది. 15 కార్మికలోకం పత్రికలు తెప్పించాలని నిర్ణయించారు. అప్పటి కంటే 5 పత్రిక లకు చందాపైకం వసూలు చేయబడినది

ధర్నాలు

తపాలా ఉద్యోగులు జాతీయ సమాఖ్య పిలుపు మేరకు నెల్లూరు పెద్దపోస్టాఫీసు ఎదుట సెప్టెంబరు 19 వ తేదీన సుమారు 8 గంటలు, 150 మంది తపాలా ఉద్యో గులు ధర్నా జరిపారు. మూడవ తరగతి ఉద్యోగుల యూనియన్ అధ్యక్షులు శ్రీ.డి. సుబ్బరామిరెడ్డి ప్రారంభోపన్యాసం చేశారు ఇ డి. ఉద్యోగులను గ్రూపు “ఇ” క్రింద గుర్తించాలని వారికి కరువు భత్యం ఇవ్వా లని, బి.పి.యం ల జీత బత్తేలు 20 పాయింట్లపై లెక్కకట్టి పెంచాలని రెండవ ప్రమోషను వెంటనే ఇవ్వాలని పని భారా నికి తగిన సిబ్బందిని మంజూరు చేయా చేయాలని, ఆర్.టి సి.వారికి వెంటనే ఉద్యో గాలు ఇవ్వాలని పొదుపు పేరిట పోస్టాఫీసు లను మూసివేయటం, బట్వాడాలు తగ్గిం చటం, సిబ్బందిని తగ్గించటం మొదలైన చర్యలకు పూనుకోరాదని, 1987 జూలై 11 న కుదిరిన ఒప్పందాన్ని అమలు జర పాలని కోరుతూ దేశవ్యాప్తంగా తపాలా ఉద్యోగులు ధర్నా చేస్తు సమస్యలను 1988 నవంబర్ నెలలో పున పరిష్కరిం చని పక్షంలో పోస్టల్ ఉద్యోగులందరు మరోసారి సమ్మె చేసేందుకు నిర్ణయమైం దని శ్రీ రామసుబ్బారెడ్డి తెలిపారు.

ఇదే రోజు గుంటూరు, విజయవాడ, కావలి, ఖమ్మంలలోని పోస్టల్ సిబ్బంది కూడా ధర్నా నిర్వహించారు.

డిపో మేనేజరు చర్యలకునిరసన

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మిధాని డిపో మేనేజర్ కార్మికులపై విచ్చలవిడిగా గైకొంటున్న కక్ష సాధింపు చర్యలను నిరసిస్తూ, తమ కోర్కెల సాధనకు స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కార్మికులు అక్టోబర్ 4 వ తేదీన రిలే నిరా హార దీక్షలు ప్రారంభించారు నిరహార దీక్ష శిబిరాన్ని ఫెడరేషన్ రాష్ట్ర కార్య దర్శి శ్రీ ఆర్. లక్ష్మయ్య ప్రారంభించారు డిపోమేనేజర్ కక్ష సాధింపు చర్యలకు, అక్రమ సస్పెన్షన్‌లకు వ్యతిరేకంగా సెప్టెంబర్ నెల 23 న ధర్నా జరిపారు. అయినప్పటికి డిపో మేనేజర్ సమస్యల పరిష్కారానికి పూను కోకుండా మొండి వైఖరి అవలంబించడంతో ఈ నిరాహార దీక్షను ప్రారంభించారు.

అన్ని రూట్లలో సర్వే జరిపి వాస్తవంగా అవసరమైన రన్నింగ్ టైమ్ ఇవ్వాలని, మెకానికల్ సిబ్బంది రాత్రిషిఫ్ట్ డ్యూటీలు చేసిన తర్వాత ఇండ్లకు చేరుకోవటానికి స్టాప్ బస్సులు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.

కార్మికులకు మంచినీటి సౌకర్యం కల్పించాలని, నగదు, టిక్కెట్లు తీసుకునే కౌంటర్లను విశాలంగా కూర్చొవటానికి అనువైన సౌకర్యాలతో ఏర్పాటు చేయా లని వారు డిమాండ్ చేశారు. సిబ్బందికి విశ్రాంతి గదులను ఏర్పాటు చేయాలని, కంట్రోలర్, ఎడిసి ఖాళీలను భర్తీ చేయా లని వారు కోరారు. అక్రమ సస్పెన్షన్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మి కులు అనారోగ్యంతో బాధపడుతున్నప్పుడు ఆర్టిసీ డాక్టర్లు సర్టిఫికెట్స్ ఇచ్చిన సంద ర్భాలలో ఆ రోజులను సిక్‌లీవ్‌గా పరిగ ణించి, వారికి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ రిలే నిరహార దీక్ష ప్రారంభించారు,

o o o

రహస్య బ్యాలెట్ కు ఎఐటియుసి వ్యతిరేకం

బెంగుళూరు లోని భారత ఎలక్ట్రానిక్స్ (బెల్) పరిశ్రమలో ఏ యూనియన్ను గుర్తించాలి అనేదానికి రహస్య ఓటింగు పద్ధతిని అనుసరించాలి అని అన్ని యూనియను అంగీకరించినా, మేనేజిమెంటుకూడా సిద్ధపడినా, ఎ ఐ టి యు.సి నాయకుడు శ్రీ ఎం. ఎస్ కృష్ణన్ మాత్రం వ్యతిరేకించాడు. ఆయన విచిత్రమైన వాదన చేశాడు. జూలై 1వ తేదీన కన్సిలియేషన్ ఆఫీసరు సమక్షంలో జరిగిన సమావేశంలో శ్రీకృష్ణన్ తన సంస్థ అనుసరిస్తున్న వైఖరిని సహితం వ్యతిరేకించాడు. రహస్య ఓటింగుకు ఒప్పుకోను అని తెగేసి చెప్పాడు.

ఎందుకయ్యా అంటే. కాంగ్రెస్ ప్రభుత్వం ట్రేడ్ యూనియన్ల యాక్టును, ఐ డి. యాక్టును సవరిస్తూ పార్లమెంటులో బిల్లు ప్రవేశ పెడుతుందని, ఆ బిల్లు ప్యాసయితే యూనియన్ గుర్తింపు విధానాలను ఎదుర్కోవాల్సి వస్తుందని వాదించాడు

తన ఎ.ఐ టి యు.సి తో సహా అన్ని ట్రేడ్ యూనియన్ సంస్థలు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టుకున్న బిల్లుకు వ్యతిరేకంగా దేశవ్యాపిత ఉద్యమానికి పూనుకుంటున్న సమయంలో ఆ నల్లబిల్లు ప్యాసవుతుందనే వింత అంచనాతో శ్రీకృష్ణన్ వాదన చేశాడు. ఆచరణలో ఆ నల్లబిల్లును కార్మికవర్గం ఏ విధంగా చిత్తుకాగితాల బుట్టలోకి నెట్టి వేసిందో చూశాం.

రహస్య ఓటింగు జరిగితే తాము ఓడిపోతామనే భయంతోనే శ్రీకృష్ణన్ కుంటి సాకులు చూపాడని స్పష్టమైంది. అందుకనే రహస్య ఓటింగుమీద మా వైఖరి ఏమిటో వివరించండి అంటూ సి ఐ.టి.యు. కార్యదర్శి డాక్టరు పాండే ఎ.ఐ.టి యు.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ ఇంద్రజిత్ గుప్తాకు లేఖ వ్రాశారు.

వరంగల్ జిల్లా వర్క్-చార్జిడ్ సభలు

వరంగల్ జిల్లా వర్క్ చార్జిడ్ ఉద్యోగులు, కార్మికులు ఇరిగేషన్. ఆర్ అండ్ బి. పంచాయితీ రాజ్ బ్రాంచి సభలు అక్టోబరు 2 న జరుపుకున్నారు. రాష్ట్ర సంఘాల అధ్యక్షులు శ్రీ కొండ్రగుంట వెంకటేశ్వర్లు గారు అధ్యక్షత వహించారు. కన్వీనరు శ్రీ యం శేఖరయ్య స్వాగతం చెప్పారు. శాసనసభ్యులు శ్రీ ఎసి రెడ్డి నరసింహా రెడ్డిగారు, సందేశం ఇచ్చారు. రాష్ట్ర సంఘాల ప్రధాన కార్యదర్శులు శ్రీ యల్. సత్తయ్య, శ్రీ.ఎ. రంగయ్య గార్లు వర్క్ చార్జిడ్ సమస్యలపై మాట్లాడారు. ఇరిగేషన్ జిల్లా బ్రాంచికి గౌరవ అధ్యక్షులు శ్రీ ఎ. నరసింహారెడ్డి గారు, అధ్యక్షులు శ్రీ భగవాన్ దాస్ గారు వర్కింగ్ ప్రెసిడెంటుగా శ్రీ జి. రాములు గారు, ఉపాధ్యక్షులు శ్రీ యం. వెంకటస్వామి. ప్రధానకార్యదర్శి శ్రీ యం. శేఖరయ్య ప్రచారకు శ్రీ జి. ఈశ్వరయ్య తదితర కార్యవర్గం ఎన్నుకోబడింది.

లే ఆఫ్ లేకుండా మిల్లునడపాలి

చీరాల నూలుమిల్లులో లే ఆఫ్ లేకుండా అందరికీ పని కల్పించాలని 80 శాతం సామర్థ్యంతో మిల్లును నడపాలని నూలు మిల్లు స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 20 వ తేదీన వందమంది ధర్నా చేశారు.

లే-ఆఫ్ నష్ట పరిహారం క్రింద సగం జీతం ఇవ్వాలని, చీరాల నూలుమిల్లు ఎం.డి ని వెంటనే బదిలీచేసి సమర్థుడైన మరో ఎం డి.ని నియమించటం ద్వారా మిల్లు సాఫీగా సాగేందుకు సహకరించాలని, అక్రమ సస్పెన్షన్లు ఎత్తివేయాలని, నోటీసు లేకుండా సస్పెన్షను అమలు జరుపరాదని, చట్టవిరుద్ధమైన వేతనాల కోతను నిలుపు చేయాలని వినతిపత్రంలో డిమాండ్ చేశారు. క్యాంటీన్ సౌకర్యం ఏర్పాటు చేయాలని, యంత్రాలను కండిషన్లో ఉంచాలని, 50 గ్రాముల కండెలు తూకం వేసి ఇవ్వాలని వినతి పత్రంలో కోరారు.

o o o

పారిశ్రామిక కార్మికుల వినిమయ ధరల సూచీ

(1960–100 పాయింట్ల ప్రాతిపదికపై)

	జూలై	1988	ఆగష్టు
ఆలిండియా	795	—	800
గూడూరు	643	—	
గుంటూరు		—	
హైదరాబాద్	827	—	843
కొత్తగూడెం (1966		—	

(రాష్ట్ర సిరీస్ 1971-100 పాయింట్లపై)

	జూలై	1988	ఆగష్టు
విశాఖపట్టణం	420		427
రాజమండ్రి	396	—	403
ఆదోని	366	—	369
వరంగల్	375	—	381
N S B. కాంప్లెక్స్	402	—	403
M R P. కాంప్లెక్స్	395	—	396

కనీస వేతనం పెంచాలి

అక్టోబరు 31 కోర్కెల దినం, నవంబరు 28న సమ్మె

సెప్టెంబరు 23-15 తేదీలలో ధన్బాద్‌లో సి.ఐ.టి.యు జనరల్ కౌన్సిల్ సమావేశం కనీసవేతనం కోసం ఆందోళనా పోరాటం జరపాలంటూ తీర్మానం చేసింది. అక్టోబరు 31న అన్ని రాష్ట్రాల్లోను "కనీసవేతన దినం" పాటించాలని నవంబరు 28న దేశమంతటా ఒక రోజుల సమ్మె చేయాలని కార్మికవర్గానికి పిలుపు యిస్తూ తీర్మానంలో పేర్కొన్నది. న్యాయమైన కనీస వేతనం లక్షలాది కార్మికులకు నిరాకరించే పాలసీని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నదనీ, ఫలితంగా అసంఘటిత కార్మికులు దరిద్రస్థాయి కంటె దిగువనే వున్నారని తీర్మానం విమర్శించింది.

చాలా రాష్ట్రాల్లో నిర్ణయించిన కనీస వేతనమే అతి తక్కువగా వుంది. పునర్నియమం చేయవలసిన సమయాల్లో అలా చేయటంలేదు సరికదా ధరలపెరుగుదలకు వాటిని జోడించడం లేదు. ఫలితంగా వేతనం నిరంతరం కోతకు గురౌతోంది.

చట్టాలను అమలుచేయక పోవటం సర్వసాధారణం. దీనికితోడు అసలు యజమానికి కంట్రాక్టర్లను నియమించి అతి తక్కువ వేతనం ముట్టజెపుతూ విపరీతంగా దోచుకుంటున్నారు ప్రభుత్వరంగమనీ, ప్రయివేటు రంగమనీ తేడా ఏమీ లేదు అంతటా ఒకటే దోపిడి దీనికి తోడు సంక్షేమ సౌకర్యాలు భద్రత, ఇంటి వసతి లేకపోవటంతో కాంట్రాక్టర క్రింద పనిచేసే కార్మికుల జీవితం మరీ దుర్భరంగా తయారైంది.

కొన్ని రాష్ట్రాల్లో సి.ఐ.టి.యు. కమిటీలు కనీసవేతనంపై చొరవ తీసుకొని ఆందోళనా పోరాటాలు సాగిస్తున్నందుకు జనరల్ కౌన్సిల్ హర్షం వ్యక్తం చేసింది. అయినా దేశవ్యాపిత ఉద్యమం ఉంటే తప్ప యీ పోరాటం కొనసాగించటం కష్టమని అభిప్రాయపడింది.

అందుకనే ట్రేడ్ యూనియన్లు అన్నీ ఐక్యంగా దేశవ్యాపితంగా విస్తృతమైన ఉద్యమంలో కలవాలని సి ఐ టి.యు. విజ్ఞప్తి చేసింది. అక్టోబరు 31న కోర్కెల దినం, నవంబరు 28న దేశ వ్యాపితంగా ఒక రోజుల సమ్మె చేయాలని పిలుపు యిచ్చింది.

ఈ సమస్యపై సి ఐ టి యు ఢిల్లీరాష్ట్ర కమిటి చొరవ చేసి నవంబరు 22 నుండ 28 వరకు వారం రోజుల పాటు సమ్మె చేయాలనీ కనీసవేతనం రు. 1050/-యి వుండాలని చేసిన తీర్మానాన్ని ప్రశంసించింది-ఢిల్లీ, హర్యాన, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, బీహార్, రాజస్థాన్, మధ్య ప్రదేశ్, గుజరాత్ రాష్ట్ర కమిటీలు సమావేశమై కనీస వేతనంకోసం సంయుక్తంగా పోరాడాలి అన నిర్ణయానికి కౌన్సిల్ హర్షం ప్రకటించింది. ఉత్తరాది రాష్ట్రాల్లో పోరాటం జరిగేటపుడు మిగతా రాష్ట్రాల్లో సంఘీభావం ప్రకటించాలని ఈ ఉద్యమం దేశ వ్యాపిత ఉద్యమంగా రూపొంది ప్రభుత్వం తన పాలసీని మార్చుకునేటట్లు వత్తిడి తేవాలని జనరల్ కౌన్సిల్ కోరింది.

వరంగల్ ఆర్ అండ్ బి కమిటీ

ఆర్ అండ్ బి జిల్లా బ్రాంచి అధ్యక్షులు శ్రీ జి రాములు, ఉపాధ్యక్షులు శ్రీ ఇంద్రసేనా రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ పి విద్యాసాగర్, ట్రెజరర్ శ్రీ టి దుర్గారావులు ఎన్నుకోబడ్డారు. వర్క్‌చార్జిడ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు గావించారు.

అంగన్‌వాడి మహిళా వర్కర్లు

"సంఘ సేవకులు" అనే పేరుతో అంగన్‌వాడిలో మహిళలు పనిచేస్తున్నారు. ప్రతి రాష్ట్రంలోను వీరి సంఖ్య వేలల్లో వుంటున్నది. వీరి పరిస్థితులు దుర్భరంగా వున్నవి. వాటిపై ఆందోళన చేయాల్సి వుంది.

కేంద్ర ప్రభుత్వమూ, రాష్ట్ర ప్రభుత్వాలు వీటికి నిధులు సమకూరుస్తున్నవి. 1986 87 సంవత్సరాంతానికి మంజూరయిన ప్రాజెక్టులు 1480. ఇవికాక రాష్ట్ర ప్రభుత్వాలే మరో 179 ప్రాజెక్టులను యిదే కాలంలో చేపట్టాయి. గ్రామీణ ప్రాంతంలోను, పట్టణ ప్రాంతంలోనూ అయితే ప్రతి 1000 మంది జనాభాకు ఒక కేంద్రాన్ని తెరవాలని అదే గిరిజన ప్రాంతమయితే 700 మంది జనాభాకు ఒక కేంద్రం తెరవాలని ప్రభుత్వ ప్లాను. స్థానికుల నుండే అంగన్‌వాడీ కేంద్రాలకు వర్కర్లను తీసుకుంటారు. వీరిని స్వచ్ఛంద సేవకులని" పిలుస్తారు మహిళలకు పసి బిడ్డలకు పోషకాహారం [illegible], స్కూల్లో చేర్చ[illegible] మైన చదువులు చెప్పటం [illegible] అనంతరం బలవర్ధక ఆహారం పంపిణీ చేయటం లాంటి పనులు యీ అంగన్‌వాడీ వర్కర్లు చేయాల్సి వుంది. 1987 చివరకు మొత్తం లక్ష 23 వేల 49 మంది వర్కర్లు ట్రయినింగ్ పొందారు.

చదవండి!
WORKING CLASS
CITU MONTHLY
6-TALKATORA ROAD
NEW DELHI-110 001

బయోలాజికల్ ఇవాన్స్

కార్మికుల ఘనవిజయం

గత నాలుగు మాసాలుగా సి ఐ టి యు నాయకత్వాన సాగుతున్న బి ఇ మహిళా కార్మికుల పోరాటం ఘనవిజయం సాధించింది. 12-10-88న, హైకోర్టులో ఇద్దరు న్యాయమూర్తుల బెంచి వెంటనే 80 మంది కార్మికులను లోనికి తీసుకోవాలని బి ఇ యాజమాన్యాన్ని ఆదేశించింది.

బి.ఇ. యాజమాన్యపు నిరంకుశ దోపిడి క్రింద నలుగుతున్న కార్మికులలో క్యాజువల్ పేరిట దోపిడీ అవుతున్న మహిళా కార్మికుల పరిస్థితి దయనీయం. పని పర్మినెంటు అయినా పనిచేస్తున్న కార్మికులు క్యాజువల్. అన్ని చట్టాలనుల్లంఘించి. కార్మికులకు రావాల్సిన చట్టపరమయిన హక్కులు, ప్రయోజనాలు సమకూరకుండా వారిని "బ్యాచీ"ల వారిగా నియమించి ప్రతి 45 రోజుల తరువాత పనిలోంచి తీసివేయటం జరుగుచున్నది. ఈ విధంగా సాగుచున్న ఈ అమానుష వైఖరికి నిరసనగా జూన్ 27న 120మంది మహిళాకార్మికులు పని నిలిపివేయటం జరిగింది. బయలాజికల్ స్టాఫ్ & వర్కర్స్ యూనియను, (సి ఐ టి యు) పోరాటానికి నాయకత్వం వహించి, కార్మికుల ఐక్యతను కాపాడుతూ సమ్మెను విచ్ఛిన్నం చేయటానికి యజమాన్యపు ఎత్తుగడలన్నింటినీ ఎదుర్కొంటూ విజయం సాధించడం జరిగింది. ఈ మహిళా కార్మికుల పోరాటానికి మద్దతుగా పట్టణంలో పెద్ద ఎత్తున సంఘీభావ ఉద్యమాన్ని నిర్మించింది సి.ఐ.టి.యు ముఖ్యంగా పెద్ద ఎత్తున మహిళా సంఘం నాయకత్వాన కదిలి ఈ పోరాటానికి చేదోడుగా నిలబడటం అభినందనీయం అజామాబాదు ప్రాంతంలోని వివిధ పరిశ్రమల్లోని కార్మికులంతా వివిధ రూపాల్లో తమ సంఘీభావాన్ని ప్రదర్శించారు. సైకిల్ ర్యాలీలు, మహిళా ప్రదర్శనలు ధర్నాలు, ఇంటింటికి ప్రచారం, కరపత్రాలు, పోరాటంలో వున్న కార్మికుల కోసం బియ్యం సేకరణ ఇట్లా ఉద్యమం సాగుతున్న నాలుగు నెలలు కూడా ఎంతో ఉత్తేజితంగా సంఘీభావ వ్యక్తంచేశారు.

లేబరు డిపార్టుమెంటు యజమాన్యానికి యూనియను మధ్యన ఒప్పందం కుదుర్చటానికి చేసిన అన్ని ప్రయత్నాలూ యజమాన్యపు మొండి వైఖరివల్ల నిరుపయోగమయ్యాయి. కార్మిక మంత్రి జోక్యాన్ని కూడా యజమాన్యం ఖాతరు చేయలేదు. చివరకు ప్రభుత్వం కార్మికుల న్యాయసమ్మతమయిన కోర్కెలను దృష్టిలో ఉంచుకొని పారిశ్రామిక వివాదాలచట్టంలోని 10బి సెక్షను క్రింద 120మంది కార్మికులను వెంటనేపనిలోకి తీసుకోవాలని, అందరినీ పర్మినెంటు కార్మికులతో సమానంగా నిర్ణయించి జీతాలు ఇతర ప్రయోజనాలను ఇవ్వాలని GO No 350 క్రింద యాజమాన్యాన్ని ఆదేశించడం జరిగింది. అయితే మొండి యాజమాన్యం హైకోర్టులో తనకు అన్యాయం జరిగిందంటూ పిటీషను వేసింది. ఆ పిటీషను 12.10.88న గౌరవనీయ న్యాయమూర్తులు జయచంద్రారెడ్డి, వెంకట్రామిరెడ్డిల బెంచి క్రింద తీర్పుకు వచ్చింది. 80 మందిని వెంటనే పనిలోకి తీసుకోవాలని (పని ఉన్నా లేకపోయినా) మధ్యంతర ఆజ్ఞలు జారీచేయటం జరిగింది. తుది విచారణ డిశంబరు 12న జరుపబడుతుంది. ఈ ఘనవిజయం సాధించిన బి.ఇ కార్మికులను, సంఘీభావం వ్యక్తం చేసిన కార్మికులను సి. ఐ. టి. యు రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ శ్రీహరి, సి. ఐ. టి. యు సిటీ కౌన్సిలు అధ్యక్ష, కార్యదర్శులు కామ్రేడ్స్ ఎస్. నరశింహారెడ్డి, డి. జి. నరశింహారావులు అభినందనలు తెలిపారు.

(11వ పేజీ తరువాయి)

ఇక అక్కడి కార్మికుల పరిస్థితి, కార్మిక సంఘాల, వాటి నాయకత్వాల పరిస్థితి చూద్దాం. అమెరికాలోని అతి పెద్ద కార్మిక సంఘాల సమాఖ్య AFL.CIO. దాని నాయకత్వం పెద్ద పెట్టుబడి దారుల తాబేదార్లుగా వ్యవహరిస్తూంటుంది. కాని, రోజువారీ తమ సమస్యల్లో సమమత మవుతున్న సాధారణ కార్మికులు తమంతటగా తాము ఉద్యమాల్లోకి రావటమేగాక, తమసంస్కరణ వాద, వర్గసంకర నాయకత్వాల్ని కూడ తప్పని సరిగానైనా కదలవల్సిన పరిస్థితులు తెస్తున్నారు. సాధారణంగా AFL-CIO. నాయకత్వం ఆయా సమస్యల్ని బట్టి ఆదేశ పాలక పార్టీలో తన సంబంధాల్ని నిర్ణయించుకుంటుంది. కాని ప్రధానంగా దానికి డెమొక్రటిక్ పార్టీతోనే గట్టి సంబంధాలుంటాయి.

మూడు ప్రధాన కారణాలు అమెరికన్ కార్మిక వర్గాన్ని వెనకబాటు ఆలోచనల్లో ఉంచగలుగుతున్నాయి. ఒకటి. ప్రపంచంలోనే అత్యంత బలవత్తరమైన సామ్రాజ్యవాదం తన ప్రధాన శత్రువు. అది తన చేతుల్లోని ఆర్థిక, రాజకీయ, సైద్ధాంతిక ఆయుధాలన్నీ ఉపయోగించి కార్మిక వర్గాన్ని చీల్చి, అవినీతి పరులుగా చేసి, అణిచిపెట్టి ఉంచగలుగుతున్నది. రెండు, కార్మికవర్గంలోని ప్రధాన సెక్షన్లను వామపక్ష ఆలోచనలవైపు పోకుండా తన ప్రచారం క్రిందనే ఉంచుకోగల్గుతున్నది. మూడు, కార్మిక వర్గం తన కంటూ ఒక రాజకీయ పార్టీ ఉండాలనే డిమాండును యూనియన్ల బ్యూరోక్రటిక్ నాయకత్వం నీరుకారుతున్నది.

(ముగింపు వచ్చే సంచికలో)

గమనిక:

గత సంవత్సరంపు సభ్యత్వం మీద యాన్యువల్ రిటర్న్స్ తక్షణమే పంపించండి..

కార్యదర్శి- సి.ఐ.టి.యు.

త్రిపుర సంఘీభావ నిధికి విరాళాలు

1)	17-3-88	శ్రీ జి. జనార్ధనరావు	25 00
2)	"	శ్రీ కొండ్రగుంట	25 00
3)	"	ఎ పి. లారి అండ్ మోటారు వర్కర్స్ ఫెడరేషన్	50.00
4)	"	ఎ.పి హైవేస్ (ఆర్ & బి) ఎంప్లాయిస్ యూనియన్	50-00
5)	"	ఎ.పి.పి.డబ్ల్యు డి. ఇరిగేషన్ ఎంప్లాయిస్ యూనియన్	50.00
6	"	ఎ పి మున్సిపల్ & పంచాయతిరాజ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్	25-00
7)	"	ఎ.పి. పంచాయతిరాజ్ (జడ్.పి.) ఎంప్లాయిస్ యూనియన్	25-00
8)	"	హైదరాబాద్ మెట్రోపాలిటన్ సీవరేజ్ బోర్డు స్టాఫ్ & ఎంప్లాయిస్ యూనియన్	25-00
9)	"	శ్రీ జి. బుచ్చిరెడ్డి ఎస్.ఎఫ్.ఐ.	10.00
10)	"	శ్రీ అబ్దుల్ ఖాదర్, హైద్రాబాద్	10-00
11)	"	శ్రీ పి మధుసూదన్ ,,	10.00
12)	"	శ్రీ టి.వి. చారి, ,,	25-00
13)	"	వై నిర్మల, సి.ఐ.టి.యు. ఆఫీసు	10 00
14)	"	శ్రీ ఎన్. నారాయణ ,,	10.00
15)	"	జి. రాజకుమారి ప్రజాశక్తి,	10-00
16)	"	కె. ప్రభాకరరెడ్డి, సి పి.ఎమ్. ఆఫీసు ,,	5.00
17)	"	శ్రీ ఎస్. వీరయ్య,	10.00
18)	"	శ్రీ పి. అంజయ్య,	25-00
19)	"	ఆర్. ఈశ్వరబాబు	5 00
20)	"	శ్రీ కె. పార్ధసారధి	10 00
21)	"	శ్రీ సి హెచ్. కృష్ణారావు,	25 00
22)	"	శ్రీ ఆర్. సాంబశివరావు, సిఐటియు	10 00
23)	"	ఎస్ నీలిమ,	10 00
24)	"	జి. సుజాత ఎస్.ఎఫ్ ఐ	5.00
25)	"	టి. జ్యోతి, టీచర్	2[illegible].00
26)	"	ఎమ్. పద్మశ్రీ	20.00
27)	"	శ్రీ పి ఎన్ మూర్తి,	10.00
28)	"	పి. విజయ, మహిళా సంఘం	10.00
29)	"	పి. సుధాసమర, యు.కె.జి.	5.00
30)	"	స్వరాజ్యం,	10 00
31)	"	శ్రీ జి. పురుషోత్తం,	10.00
32)	"	శ్రీ జోలల్, ఆర్.టి సి డ్రైవర్.	10 00
33)	"	శ్రీ కె. సూర్యకుమార్,	10.00
34)	"	శ్రీ ఎస్. రాజు, డివైఎఫ్ఐ	5 00
35)	"	శ్రీ రాధేశ్యామ్, హైదరాబాదు	25.00
36)	"	శ్రీ ఎస్. చిన్నపరెడ్డి ఆర్టిసి ,,	10 00
37)	"	శ్రీ వలి, ఆంధ్ర ప్రజా నాట్యమండలి	5 00
38)	"	శ్రీ వి. శ్రీహరి,	10 00
39)	"	శ్రీ ఎస్. వినయకుమార్,	20 00
40)	"	శ్రీ ఎల్.ఎన్. చారి, ఉపాధ్యాయుడు	10.00
41)	"	శ్రీ బి. సత్యనారాయణ, లెక్చరర్,	10-00
42)	"	శ్రీ పి. సత్యనారాయణ, ఉపా॥	20 00
43)	"	శ్రీ డి.వి ప్రసాద్ "	10.00
44)	"	శ్రీ బి. శ్రీనివాసరావు, ఉద్యోగి,	25.00
45)	"	శ్రీ ఎమ్. సంయుక్త, ఉపాధ్యాయిని	10.00
46)	"	శ్రీ ఎమ్. నరహరి, లెక్చరర్,	10.00
47)	"	శ్రీ ఎన్.ఎస్. శాస్త్రి, ఉపాధ్యాయుడు	10 00
48)	"	శ్రీ ఎ రాములు, ఆర్టిసి,	10.00
49)	"	శ్రీ ఎస్ భుజంగరావు షాప్ ఉద్యోగి	20 00
50)	6_4_88	శ్రీ పి. సుదర్శన్, షాప్ ఉద్యోగి	30 00
51 _ 52		శ్రీ కృష్ణ, సాగర్	50.00
53 - 57		శ్రీ ఎ. వెంకటయ్య, శివప్రసాద్, శంకర్, శేఖర్, పి. వెంకటేశ్వర్లు	100.00
		శ్రీ నర్సోజీ జి. జనార్ధనరావు	30.00
		ఎమ్ వేణుగోపాల్‌రావు, కామేష్, బి ఎన్. సుందరం, బొద్దుల లక్ష్మినారాయణ సిరిసిల్ల), విఠల్, శంకరమ్మ, సి హెచ్. ప్రసాద్	80.00
		పి రమాదేవి, మహిళాసంఘం	10.00
69)	8-7_88	వీడియో ఎంప్లాయిస్ యూనియన్,	600-00
70)	"	హెచ్ఎమ్‌టి (బి) పార్టీ యూనిట్,	70-00
71)	"	నెల్లూరు స్టార్చిబోర్డు వర్కర్స్ యూనియన్,	31-00
72)	6_10_88	శ్రీ పి సత్యనారాయణ, ఎస్‌టిపిసి	5.00
73)	"	ఎమ్ ఎస్ శంకర్‌రావు "	10-00
74)	"	ఎస్.ఇ. నాగేష్ "	10.00
75)	"	ఎస్.ఎస్ ఆర్.సి మూర్తి "	10 00
76)		వి. సత్యనారాయణ "	10 00
77)		సి హెచ్. సంజీవరావు	[illegible]
78)		వి. అప్పారావు "	10_00

త్రిపుర కష్టజీవులకు సంఘీభావం అత్యంతవుసరం

సుందరయ్య ఆశయాల సాధనకు అంకితమవుదాం

జ్యోతిబసు ప్రసంగం

దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు, రాజీవ్‌గాంధీ ప్రభుత్వానికి ప్రత్యామ్నాయ కార్యక్రమం ఆధారంగా ప్రతిపక్ష ప్రత్యామ్నాయం ఏర్పాటుకు, ప్రజా సమస్యల పరిష్కారానికి వామపక్ష ప్రజాతంత్ర, లౌకిక పార్టీలు, శక్తులు కలిసికట్టుగా పోరాడాలని మార్క్సిస్టు పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు ఉద్ఘాటించారు. 10. 0-88న సుందరయ్య విజ్ఞాన కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం బ్రహ్మాండమయిన బహిరంగసభలో ప్రసంగిస్తూ కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్యకు ఆయన ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరై సుందరయ్య విజ్ఞానకేంద్రానికి ప్రారంభోత్సవం చేయగలిగినందుకుతాను చాలా ఆనందపడుతున్నానని. గర్వపడుతున్నానని శ్రీ జ్యోతిబాసు చెప్పారు. సుందరయ్యకు అంకితం చేయబడిన ఇటువంటి విజ్ఞాన కేంద్రం ఆయనకు సముచితమైన స్మృతిచిహ్నం. కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే నాయకుడు కాదు. భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీని, కమ్యూనిస్టు వుద్యమాన్ని నిర్మించిన అఖిలభారత నాయకునిగా ఆయన మీకు తెలుసు, సుందరయ్య ఎంత అంకితభావం గలవారో తెలియని చాలా మంది యువ కామ్రేడ్‌లకు మనమంతా గురుచేయాలి. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడటానికి ఆయన సర్వస్వాన్ని త్యాగంచేసి, కమ్యూనిస్టు సమాజ లక్ష్య సాధనకు కృషి చేశారు. ఉన్నతమైన తెలంగాణా సాయుధ పోరాటానికి అగ్రగామి నాయకులలో ఆయన ఒకరు

కామ్రేడ్ సుందరయ్యను కోల్పోయినందుకు మనం విచారపడుతున్నాం కానీ సుందరయ్య అసంపూర్తిగా మిగిల్చిన పనిని కొనసాగిస్తామని మనం ప్రతిన పూనగలగాలి. ఈ కేంద్ర మార్క్సిస్టు-లెనినిస్టు ఉ మైన మనకేగాక ఇతరులకు, అభ్యుదయ ప్రజలందరికీ విజ్ఞాన కేంద్రమని నాకు చెప్పారు. ఉదారులయిన మిత్రులు అందించిన గ్రంధాలయం యిప్పటికే కేంద్రంలో ఏర్పాటు చేశారు.

మన పార్టీ ప్రధాన కేంద్రం కలకత్తాలో వున్నప్పుడు కామ్రేడ్ సుందరయ్య గ్రంథాలయం వుండేది దాన్ని ఈ కేంద్రానికి యిప్పటికె తరలించినట్లు తెలిపారు. మనం మార్క్సిజం - లెనినిజాన్ని అధ్యయనం చెయాలి. దీనిని ఒక శాస్త్రంగా మనం పరిగణిస్తాము. కాని ప్రపంచదేశాల్లోని వివిధ పరిస్థితులకు దానిని వర్తింపచేయడంలో ఇబ్బంది వుత్పన్నమవుతున్నది. ఇటువంటి సంస్థలు ఎంతో ప్రాధాన్యత గలవి. ఆంధ్రప్రదేశ్‌లోనేగాక భారతదేశంలోని ఇతర ప్రాంతాల్లో కూడా రాజకీయ, సామాజిక, సాంస్కృతిక జీవనంపై పరిశోధన జరగాలి. ఇక్కడ, అలాగే యితర చోట్ల మేధావులైన మనమిత్రులు మనకు సహకరిస్తారు. వారేమి కనుగొన్నారో, వుద్యమాల నిర్మాణానికి, సమాజంలో మౌలికమార్పుకు ఏమి చేయాల్సిన అవసరమున్నదో మనకు సలహాయిస్తారని తాను గట్టిగా భావిస్తున్నానని శ్రీ జ్యోతిబాసు చెప్పారు.

మోటూరు ప్రసంగం

మార్క్సిస్టుపార్టీ రాజ్యసభ సభ్యులు, విజ్ఞానకేంద్రం ట్రస్టు కోశాధికారి శ్రీ మోటూరు హనుమంతరావు తొలుత సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎర్ర జెండాను ఆవిష్కరించారు. అనంతరం బహిరంగసభలో ప్రసంగిస్తూ యిది ఒక మహత్తర సమయమని ఆయన నొక్కి చెప్పారు. ఆంధ్ర ప్రదేశ్‌లో మొట్టమొదటిగా ఎర్ర జెండాను ఎగురవేసిన మహనీయుడు సుందరయ్యగారేనని చెప్తూ మార్క్సిస్టు-లెనినిస్టు భావాలతో ఆయన ఉత్తేజాన్ని పొందటమే కాక దక్షిణాది రాష్ట్రాలలోనూ, దేశంలోనూ యీ భావాలను వ్యాపింపచేయటానికి ఆయన శాయశక్తులా కృషి చేశారని శ్రీ హనుమంతరావు చెప్పారు. ఆనాడు ఈఎర్ర జెండాను పరాయిజెండాగా వర్ణిస్తూ అసాధ్యమూ, అసహజమూ అయిన సమానత్వాన్ని ప్రవేశపెట్టడానికి కమ్యూనిస్టులు తెచ్చిన జెడకగా కొంత మంది ప్రచారం చేశారు. కాని ఆ జెండా యీనాడు ప్రపంచానికి ఆశాజ్యోతిగా వెలుగొందుతూ విజ్ఞానాన్ని వెదజల్లుతున్నదని శ్రీ హనుమంతరావు చెప్పారు. మార్క్సిజం లెనినిజంలో నూతన సమాజ స్థాపనకు కృషి చేయాలన్న భావం యిమిడి వుంది. ఈ భావం ఆధారంగానే ఎర్రజెండా రూపొందిందని ఆయన చెప్పారు.

ఈ ఎర్రజెండా అధ్వర్యంలో నేడు మూడవ వంతు ప్రపంచం కష్టజీవుల రాజ్యంగా మారిందని శ్రీ హనుమంతరావు అన్నారు ఇంతకు ముందు సామ్రాజ్యవాదులు, పెట్టుబడిదారులు యుద్ధాలతో ప్రజలను పీడించారని, అయితే ఇందుకు విరుద్ధంగా ప్రపంచ శాంతికి, సోషలిస్టు ప్రపంచం పాటుపడుతున్నదని ఆయన అన్నారు. వందల అలీన దేశాలు కూడా ఈ కృషిలో కలిశాయని చెపుతూ సామ్రాజ్యవాదులు రాజీకిరాక తప్పదని ఆయన అన్నారు. మనదేశంలోనూ, ఇతర దేశాలలోనూ ఎర్రజెండానాయకత్వంలో విముక్తి పోరాటాలు సాగుతున్నాయని చెప్తూ సుందరయ్య ఎత్తిన ఎర్రజెండా దించకుండా ముందుకు పోతామని ఆయన అన్నారు. విజ్ఞానం లేకుండా కార్మికులు, కర్షకులు యీ జెండాను ముందుకు తీసుకుపోలేరని చెప్తూ విజ్ఞాన వారధిగా సుందరయ్య విజ్ఞాన కేంద్రాన్ని అభివృద్ధి చేస్తామని శ్రీ హనుమంతరావు చెప్పారు.

ఇదీ సుందరయ్య విజ్ఞాన కేంద్రం

సుందరయ్య విజ్ఞాన కేంద్రం ప్రారంభమైంది. కార్మిక, కర్షక ప్రజానీకం ప్రజాతంత్ర వాదులూ అందించిన భూరి విరాళాలతో ఈ కేంద్రం ఏర్పాటైంది.

ఆంధ్ర దేశంలో ఎర్రజెండా మొదటి సారి ఎగుర వేసిన మహానుభావుడు కామ్రేడ్ పి.ఎస్. ఎర్ర జెండా ఎగురవేయడానికి దానిని నిలబెట్టడానికి కావలసింది ఆవేశం మాత్రమే కాదు ఆలోచన. శాస్త్రీయ అవగాహన. అలాంటి అవగాహన కలిగించే వారధిగా సుందరయ్య విజ్ఞాన కేంద్రం వుంటుందని కామ్రేడ్ హనుమంతరావు పతాకావిష్కరణానంతరం తమ ప్రసంగంలో పేర్కొన్నారు

ఆ వారధిలో ఏ అంశాలు వున్నాయి మనకు ఎలా తోడ్పడుతుంది అని అనేక మంది ఉత్సాహంతో ప్రశ్నిస్తున్నారు.

గ్రంథాలయం

సుందరయ్య విజ్ఞాన కేంద్రానికి మకుటాయమానమైన విభాగం గ్రంథాలయం. కామ్రేడ్ సుందరయ్యగారు ఎంతో అధ్యయనం చేసేవారు ఆయన స్వంత గ్రంథాలయంలో 12 వేలకు పైగా పుస్తకాలు వున్నాయి. ఇందులో విజ్ఞాన సర్వస్వాల నుంచి వివిధ సమస్యల మీద ప్రచురించిన కరపత్రాల వరకు వున్నాయి.

గ్రంథాలయానికి ప్రముఖ సాహితీ వేత్తలు శ్రీయుతులు ఉప్పల లక్ష్మణరావు, కొండేపూడి లక్ష్మీనారాయణ గారల గ్రంథాలయాలను విరాళం యిచ్చారు. ప్రముఖ సాహితీ విమర్శకులు శ్రీ ఆరుద్ర శమ గ్రంథాలయం ఇస్తామని వాగ్దానం చేయడమేగాక, 2 వేల పుస్తకాలు పంపారు గూడా. సోషలిస్టు దేశాలు ప్రచురించే గ్రంథాలు ఆయా దేశాలు వాగ్దానం చేశాయి. ఆ విధంగా గొప్ప గ్రంథాలయం పరిశోధకులకు సహితం ఉపయోగించేది-రూపొందుతున్నది.

పఠనాలయం

సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిత్య వ్యవహారంగా ప్రజలందరికీ ఆకర్షణీయంగా వుండేది పఠనాలయం సాధ్యమైనన్ని ఎక్కువ పత్రికలు తెప్పించే ప్రయత్నం జరుగుతున్నది. అందులో భాగంగా పిల్లల విభాగం గూడా ఏర్పాటౌతున్నది.

పఠనాలయం సుసంపన్నం చేసేందుకు పత్రికలకోసం మేనేజింగ్ ట్రస్టీ కామ్రేడ్ ఎల్. బి. జి విజ్ఞప్తి చేశారు.

కార్మిక వర్గానికి సంబంధించిన సాహిత్యం, పత్రికలకు మన యూనియన్లు చందాలు కడితే మంచిది. ఆలోచించండి.

థియేటర్లు

600 మంది పైగా కూర్చొనగల ఒక థియేటర్, 150మందిలో చిన్న సమావేశాలు జరుపుకునేందుకు మరొక చిన్న హాలు తయారౌతున్నాయి. వీటికి పూర్తి రూపురేఖలు దిద్దుతున్నారు

అమరవీరుల గ్యాలరీ

సుందరయ్య విజ్ఞాన కేంద్రలో మరొక హైలైట్ అమరవీరుల గ్యాలరీ ప్రజాతంత్ర ఉద్యమాలలో అసువులర్పించిన వారందరి ఫోటోలలో ఈ గ్యాలరీ ఏర్పాటు ఔతుంది. ఇందుకు అనువుగా ఫొటోలను సేకరిస్తున్నారు.

సుందరయ్య స్మృతి హాలు

నిర్మలము, నిష్కళంకము, నిరాడంబరము అయిన జీవితం కామ్రేడ్ సుందరయ్యగారిది. కాని అధ్యయనం, విషయ సేకరణ వారి జీవితక్రమంలో భాగం వీట న్నిటిని కలిపి ఆయన జీవితంలో ఉపయోగించినవస్తువులను దుస్తులను కలిపి, ఆయన జీవిత ఘట్టాల ఫోటోలను కలిపి ఎగ్జిబిషన్ ఏర్పాటైంది.

అమరవీరుల గ్యాలరీ మనలను ఉత్తేజపరుస్తుంది. స్మృతిహాలు సుందరయ్యగారి ప్రత్యేక లక్షణాలను మన కళ్లముందు వుంచుతుంది. థియేటర్లు మన సాంస్కృతిక జీవితవికాసానికి తోడ్పడతాయి.

ఇదీ సుందరయ్యగారి విజ్ఞాన కేంద్రం.

ప్రముఖుల సందేశాలు

కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య స్మృతికి నివాళులర్పిస్తూ, విజ్ఞానకేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతం కావాలని కోరుతూ మార్క్సిస్టు పార్టీ తమిళనాడు కమిటీ కార్యదర్శి శ్రీ నల్లశివం శుభాకాంక్షలు తెలిపారు. మద్రాసులోని ప్రముఖ పారిశ్రామిక వేత్త శ్రీ పి. ఓబుల్ రెడ్డి తమ సందేశంలో, విజ్ఞాన కేంద్రం పూర్తి అయి ప్రారంభించబడుతున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. కీర్తిశేషులు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య సిద్ధాంతాన్ని ప్రజలు అర్థం చేసుకొని, సజీవంగా పుంచడానికి సుందరయ్య విజ్ఞాన కేంద్రం, మేధోపరమైన కార్యాచరణకు కేంద్రంగా వుంటుందని తాను విశ్వసిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సి.పి.ఐ. నాయకులు శ్రీ దాసరి నాగభూషణరావు, మాజీ వైస్ చాన్సలర్ డాక్టరు రాజా రామ్మోహనరావు, ఏలూరులోని సర్ సి. ఆర్. ఆర్. కళాశాల కరస్పాండెంట్ శ్రీ వి.వి.ఎన్. ప్రసాద్, నంద్యాల ఎం.పి. శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి, కార్యక్రమం విజయవంతం కావాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు.

సుందరయ్య విజ్ఞానకేంద్రం ద్వారా యువతరం వారు, భావితరాల వారు జ్ఞాన సముపార్జనచేసి, సుందరయ్య లాంటి ప్రజానాయకులు విజ్ఞానవంతులుగా తయారవుతారని ఆశిస్తున్నట్లు నెల్లూరు జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ నేదురుమల్లి నరసింహారెడ్డి తమ సందేశంలో పేర్కొన్నారు.

ఆయనను రిక్రూట్ చేసిన ఆయన రిక్రూట్ చేసిన నాయకుల సందేశాలు

కామ్రేడ్ సుందరయ్య గారిని కమ్యూనిస్టు ఉద్యమంలోకి, పూర్తి కాలం పని చేసే కార్యకర్తగా రిక్రూట్ చేసింది కామ్రేడ్ అమీర్ హైదర్ ఖాన్ స్వాతంత్ర్యానంతరం ఆయన పాకిస్తాన్‌లో వుంటున్నారు. ఈ మధ్యనే పాకిస్తాన్ ప్రభుత్వం సంవత్సరాల తరబడి పెట్టిన అడ్డంకులను అధిగమించి భారత దేశం వచ్చారు.

కామ్రేడ్ సుందరయ్య విజ్ఞాన భవన ప్రారంభోత్సవానికి ఆయన శుభాకాంక్షలు అందిస్తూ సందేశం పంపారు.

నేను "రిక్రూట్" చేసిన సుందరయ్య అంటూ గర్వంగా పేర్కొన్నారు ఆయన ఆ సందేశంలో

అలాగే

కామ్రేడ్ సుందరయ్య గారు రాజకీయాలు వివరించి కమ్యూనిస్టు ఉద్యమం వైపు తెచ్చిన వారిలో కామ్రేడ్ నంబూద్రిపాద్ ఒకరు.

కామ్రేడ్ నంబూద్రిపాద్ గారు సుందరయ్య విజ్ఞానకేంద్రం ప్రారంభోత్సవానికి శుభాకాంక్షలు తెలుపుతూ సందేశం పంపారు.

తమ మొదటి సమావేశం తుది నిర్ణయానికి దారి తీసిన చర్చలు, తాను తటపటా యిస్తున్న సందర్భంలో బాధ్యతలు స్వీకరించే విధంగా కామ్రేడ్ సుందరయ్య తనను ఎలా ప్రోత్సహించి భుజం తట్టి ధైర్యం యిచ్చిందీ ఆయన సందేశంలో పేర్కొన్నారు.

ఇలా తనను కమ్యూనిస్టును చేసినవారు తాను కమ్యూనిస్టుగా ఆకర్షించిన వారూ గూడా సందేశం పంపడం అత్యంత ఆనంద దాయకంగా వుండింద.

రెండు పెద్ద సోషలిస్టు దేశాల సందేశాలు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం ప్రారంభోత్సవ సందర్భంగా రెండు పెద్ద సోషలిస్టు దేశాలు సందేశాలు పంపారు.

సోవియట్ యూనియన్ ప్రతినిధిగా ఆదేశపు మద్రాస్ దౌత్య వ్యవహర్త కార్యాలయంలో సాంస్కృతిక శాఖాధిపతిగా వున్న కామ్రేడ్ ప్రత్యక్షంగా పాల్గొన్నారు.

"ఆయన పోరాట వీరుడు. గొప్ప పోరాట వీరుడు. మా దేశానికి మిత్రుడు. అత్యంత ఆప్త మిత్రుడు." అంటూ తన సందేశంలో పేర్కొన్నారు.

మన ప్రధాని చైనా పర్యటన సందర్భంగా చైనా రాయబారి పెకింగ్ వెళ్ళారు. అందువల్ల ప్రత్యక్షంగా పాల్గొన లేక సందేశం ద్వారా శుభాకాంక్షలు అందజేశారు

రెండు దేశాల ప్రజల మధ్య స్నేహ వారధిని నిర్మించడంలో అనుపమాన కృషి చేశారని, చిరకాలంతాము ఆయనను గౌరవిస్తామని అందులో పేర్కొన్నారు.

సోషలిజానికి అందులో అంతర్భాగంగా అంతర్జాతీయతకు, సూత్రబద్ధమైన అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యతకు అంకితమైన కృషి చేశారు కామ్రేడ్ సుందరయ్య.

ఆ అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం అందించిన నివాళి ఇది. ***

గేయం

జనం నుదుటి సిందూరం
ఆరిపోని అంగారం
మనుషుల్లో బంగారం
మేలిరకపు మందారం

రగలే జ్ఞాపకాలు రగుల్
తెలంగాణ పోరు సెగల్
ధనస్వామి గుండె గుబులు
ప్రతిధ్వనించు రేయిపగల్

To

Address

సి.ఐ.టి.యు. ఆంధ్రప్రదేశ్ కమిటి తరపున శ్రీ నండూరి ప్రసాదరావుచే పుష్పా ప్రింటర్స్‌లో ముద్రించబడి
1-1-60/2 ఇపైకార్ మాన్షన్ హైదరాబాద్-నుండి ప్రచురించబడింది.

మనసు ఫౌండేషన్

పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	KLV01A 227
పుస్తకం పేరు	కాశికేకలూకం
తారీఖు	24-8-2023
ముందు అట్ట	NO
వెనుక అట్ట	NO
మొత్తం పేజీలు	21
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	NO
లేని పేజీలు	NO
తయారు చేసినది	Mounika
పేజీలు విడదీసినది	Mounika
స్కాన్ చేసినది	Mounika
పరీక్ష చేసినది	MANASA
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
స్కాన్ చెయ్యనివి	
తప్పులు	NO
పరిస్థితి	good